విశాఖపట్టణం
మంగళవారం 1 సెప్టెంబర్ 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 200 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## ప్రతీ డిపోలోనూ ఎలక్ట్రిక్ బస్సులు

రాష్ట్రానికి కొత్తగా 1050 వాహనాలు

అక్టోబర్ లోగా 350 బస్ అందుబాటులోకి

ఆర్టీసీ పక్కా ప్రణాళిక




2



## పర్యావరణ నిబంధనలు పాటించాల్సిందే

**ప్రతీ పరిశ్రమ 33 శాతం పచ్చదనాన్ని పెంచాలి**

**పారిశ్రామిక వేత్తలు సామాజిక బాధ్యతగా తీసుకోవాలి**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు**

**(అమరావతి - జయజయహే)**

ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం వల్ల వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని ..మిగతా 2లో

## నాడు సంకల్పం..
# నేడు సాక్షాత్కారం







**నేను శంకుస్థాపన చేసా... నేనే ప్రారంభించా**

**2028కి రెండో దశ పూర్తి చేస్తాం**

**కరువు నేలపై కృష్ణమ్మను తెచ్చాం**

**నిజమైన బంగారు కొండగా మారుస్తాం**

**సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు**

**వెలిగొండ ప్రాజెక్టుకు లాంఛనంగా జలహారతి**

**(ప్రకాశం - జయజయహే)**

దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, ఫ్లోరైడ్, కరవుతో అలమటించిన ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత రాతను మార్చే చారిత్రక ఘటం ఆవిష్కృతమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలిదశను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారికంగా ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. నల్లమల కొండలను తొలిచి కృష్ణా జలాలను తరలించే ఈ భగీరథ ప్రయత్నం ఎట్టకేలకు సాకారమైన నల్లమల సాగర్‌లో జలసిరిగా రూపాంతరం చెందింది. సోమవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని వెలిగొండ ప్రాజెక్టు వద్ద ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ..మిగతా 2లో

# పులుల సంరక్షణకు స్టీరింగ్ కమిటీ

**సీఎం అధ్యక్షతన నియామకం**

**పులుల సంఖ్య పెంపు, ఆవాసాల రక్షణకు ప్రాధాన్యత**

**రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

**(అమరావతి - జయజయహే)**

రాష్ట్రంలో పులుల సంరక్షణ, వాటి ఆవాసాల రక్షణ, వన్యప్రాణుల భద్రతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇచ్చింది. నాగార్జునసాగర్--శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీ ఆర్) పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి అధ్యక్షతన స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఈ స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్--1972లోని సెక్షన్ 38ఖ కింద జీఓ నెంబర్ 42 ద్వారా ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి కమిటీకి చైర్‌పర్సన్‌గా, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల ఫీల్డ్ డైరెక్టర్ కూడా కమిటీలో సభ్యుడిగా ఉంటారు. వన్యప్రాణి నిపుణులు డా లక్ష్మీరాణి, మూర్తి కాంతిమహంతికి కూడా చోటు కల్పించారు. స్టేట్ ట్రైబల్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యులను నియమించారు.

ఈ కమిటీ ప్రధానంగా ఎన్ ఎస్ టీ ఆర్ లో పులుల సంరక్షణతో పాటు కో-ప్రిడేటర్లు, ప్రే స్పీషీస్, వాటి ఆవాసాల రక్షణ, పర్యవేక్షణ, భద్రతా చర్యలు వంటి అంశాలపై సమన్వయంతో ..మిగతా 2లో



### బీసీ డెడికేషన్ కమిషన్
## పదవీ కాలం పొడిగింపు

**సెప్టెంబర్ 30 వరకు తదుపరి చర్యలకు ఛాన్స్**

**రిజర్వేషన్లు ఖరారే కీలకం**

**(అమరావతి - జయజయహే)**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ పదవీకాలాన్ని మరోసారి పొడిగించింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్‌కు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్‌కు సంబంధించిన స్టాట్యూటరీ విధులు, బాధ్యతలు, తదుపరి చర్యలు పూర్తి చేసేందుకు ఈ పొడిగింపు ఇచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 19న డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను కమిషన్‌గా నియమిస్తూ బీసీల వెనుకబాటుతనంపై సమకాలీన, ..మిగతా 3లో



## రెండేళ్లుగా ఏమీ కనుగొనలేదు

**సిట్ విచారణతో సాధించిందేంటి..?**

**రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డికి నోటీసులు**

**లిక్కర్ స్కామ్ విచారణపై సుప్రీం కోర్టు సీరియస్**

**(ప్రత్యేక ప్రతినిధి - జయయజహే)**

రాష్ట్రంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం అక్రమ రవాణా కేసులో సిట్ తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రెండేళ్లుగా కేసు నడుస్తోందని, ఇంతవరకు ఏం కనుగొనలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందుగా సిట్ తీరును ఎగ్జామిన్ చేసి ఆ తర్వాత హైకోర్టు తీర్పును పరిశీలిస్తామని పేర్కొంది. రాజ్ కెసిరెడ్డి కేసులో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ..మిగతా 2లో

### రాజకీయ విలువలకు
# ప్రతిరూపం రోశయ్య

**ఆయ విగ్రహం 'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్‌మన్'గా నిలవాలి**


**జీవిత చరిత్ర తెలిసేలా మ్యూజియం ఏర్పాటు చేయాలి**

**మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలు... మాజీ సీఎం రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరణ**

**రోశయ్య కుటుంబసభ్యులతో ప్రత్యేక భేటీ**

**(విశాఖపట్నం - జయజయహే)**

రాజకీయ విలువలకు మానవ రూపం, నిజాయతీకి నిలువెత్తు ప్రతిరూపం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య గారు. విశాఖపట్నంలోని సిరిపురం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన రోశయ్య గారి ..మిగతా 3లో



## జీడీపీ.. అదుర్స్..!

7.8 శాతంగా నమోదు

పుంజుకున్న ఆర్థిక పురోగతి



2

### కదులుతున్న బస్సులో
# బాలికపై రేప్


**ఢిల్లీలో దారుణ సామూహిక అత్యాచారం**

**డ్రైవర్, కండక్టర్ అరెస్ట్.. బస్సును సీజ్ చేసిన పోలీసులు**



3

# నాడు సంకల్పం..
# నేడు సాక్షాత్కారం





**మొదటి పేజీ తరువాయి...**

బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.." తానే 30 ఏళ్ల క్రితం పునాది వేసిన ప్రాజెక్టును, మళ్లీ తానే స్వయంగా పూర్తి చేసి జాతికి అంకితం చేయడం తన జీవితంలో అత్యంత అరుదైన, చారిత్రక అదృష్టమని సగర్వంగా ప్రకటించారు. కరవు నేలపై కృష్ణమ్మ సరికొత్త చరిత్ర లఖించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టు చరిత్ర చెబుతూ 1996లో తాను శంకుస్థాపన చేశానని వివరించారు. మూడు దశాబ్దాలపాటు ఎన్నో సవాళ్లు, ఆటంకాలు ఎదురైనప్పటికీ, చివరకు తొలి దశను పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. "నాడు నేను చేసిన సంకల్పం నేడు నల్లమల సాగర్‌లో కృష్ణమ్మ జలసిరిగా సాక్షాత్కరించింది. కొండలు అడ్డొచ్చినా సరే, వాటిని తొలిచి ముందుకు సాగాం. ఎన్నో సమస్యలు, సవాళ్లు వాటన్నింటినీ అధిగమించి ఈ కరవు నేలకు కృష్ణా జలాలను తీసుకొచ్చాం. ఇది మా ప్రభుత్వ కమిట్‌మెంట్" అని చంద్రబాబు పేర్కొన్నారు.

శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయల్దేరిన కృష్ణా జలాలు, మార్కాపురం చెన్నకేశవ స్వామి కొలువైన ఈ నేలకు హారతి ఇచ్చేలా నీటిని తీసుకురావడం వెనుక ఎంతో మంది కృషి ఉందని కొనియాడారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్లో బ్రహ్మాండమైన టీమ్ లీడర్‌గా వ్యవహరించిన మంత్రి నిమ్మల రామానాయుడుని ప్రజల సమక్షంలోనే అభినందించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములను, ఇళ్లను త్యాగం చేసిన ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞత తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని 11 గ్రామాల ప్రజల త్యాగం వల్లే లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు వచ్చాయని కొనియాడారు. వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

నిర్వాసితుల సంక్షేమం, పునరావాసానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు పునరావాసం కోసం ఇప్పటివరకు భారీగా నిధులను ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ప్రాజెక్టు నిర్వాసితుల కోసం మొత్తం రూ. 1,071 కోట్లు కేటాయించి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇటీవల నిర్వాసితులకు రూ. 165 కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. నిర్వాసిత కుటుంబాలకు అదనంగా రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. వెలిగొండ ప్రాజెక్టు బంగారు కొండగా మారబోతోందని ముఖ్యమంత్రి అభివర్ణించారు. కరవు, ఫ్లోరైడ్ మహమ్మారితో దశాబ్దాలుగా నలిగిపోయిన మార్కాపురం, పరిసర ప్రాంత ప్రజల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చడానికి ఈ ప్రాజెక్టు అత్యంత కీలకం కానుంది. వెలిగొండ ప్రాజెక్టులో గరిష్టంగా 53 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సదుపాయం ఉందని సీఎం వెల్లడించారు. దటి దశ పనులను మొత్తం రూ.7,983 కోట్ల వ్యయంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. నీటి నిల్వ ద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, తాగునీరు, సాగునీటి కొరత శాశ్వతంగా తీరుతుందని భావిస్తున్నారు.

దేశంలోని, రాష్ట్రంలోని ప్రధాన నదులైన గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను పరస్పరం అనుసంధానించాలని చంద్రబాబు ప్రతిపాదించారు . ఈ నదుల అనుసంధానం ద్వారా నాలుగు దక్షిణాది రాష్ట్రాల్లోని కోట్ల ఎకరాల పంట పొలాలు సుసంపన్నం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టును రాబోయే పుష్కరాలకు ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఆ తర్వాతే మార్కాపురంలో కృష్ణా పుష్కరాలను అత్యంత వైభవంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను వాస్తవంగా పూర్తి చేయకుండానే, కేవలం సినిమా సెట్టింగులు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నించారని చంద్రబాబు మండిపడ్డారు. ఈ విలువైన ఐదేళ్ల కాలాన్ని వారు పూర్తిగా నిర్లక్ష్యం చేసి గాలికొదిలేశారని, వారి ఫేక్ ప్రచారాలను చూస్తే ఆవేదన కలుగుతోందని అన్నారు. 2024 ఎన్నికల తర్వాత రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడిందని, అభివృద్ధి పథంలో మళ్లీ ముందడుగు పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, రాబోయే కాలంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తిగా అందుబాటులోకి తెస్తామని సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2028 నాటికి వెలిగొండ ఫేజ్-2 పనులను కూడా పూర్తిగా పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కరవును తరిమికొట్టి, వెలిగొండను నిజమైన బంగారు కొండగా మార్చే వరకు కూటమి ప్రభుత్వం విశ్రమించదని స్పష్టం చేస్తూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.



# ప్రతీ డిపోలోనూ ఎలక్ట్రిక్ బస్సులు

**రాష్ట్రానికి కొత్తగా 1050 వాహనాలు**

**అక్టోబర్ లోగా 350 బస్ అందుబాటులోకి**

**ఆర్టీసీ పక్కా ప్రణాళిక**

**(అమరావతి - జయజయహే)**

ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ శుభవార్త అందించింది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా ప్రతీ డిపోలోనూ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1050 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. డిసెంబర్ నాటికి ఈ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురానుందని తెలుస్తోంది. అలాగే మొత్తం దశలవారీగా 5500 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని చూస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటోంది. ప్రస్తుతం స్త్రీశక్తి పథకం అమలు చేయడం ద్వారా బస్సుల్లో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగింది. ఈ రద్దీని నివారించాలంటే ఎలక్ట్రిక్ బస్సులే సరైన మార్గమని ఏపీఎస్ఆర్టీసీ భావిస్తోంది. అందుకనుగుణంగా చర్యలు చేపడుతోంది.

**అక్టోబర్ నాటికి 350 ఎలక్ట్రిక్ బస్సులు**

ఈ ఏడాది అక్టోబర్ చివరి నాటికి 350 ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్రంలో తిప్పాలని ఏపీఎస్ఆర్టీసీ లక్ష్యం పెట్టుకుంది. ఆ తర్వాత దశలవారీగా డిసెంబర్ నాటికి 1050 ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను తిప్పనుంది. భవిష్యత్తులో మొత్తం 5500 బస్సులను తీసుకురావాలని రంగం సిద్ధం చేసుకుంటోంది. అయితే ఎలక్ట్రిక్ బస్సుల కోసం అన్ని డిపోల్లో ఆర్టీసీ అధికారులు ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఏర్పాటు ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడేందుకు డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహిస్తోంది. ప్రయోగాత్మకంగా ఇప్పటికే కొన్ని సర్వీసులను అందుబాటులోకి తీసుకురాగా.. మరిన్ని సేవలను తీసుకొచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని ప్రతీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. దీంతో ప్రతీ బస్టాండ్‌లోనూ ఇవి కనిపించనున్నాయి. ఇప్పటికే అన్ని బస్టాండ్లలో ఛార్జింగ్ స్టేషన్ల పనులు ఊపందుకున్నాయి.

**ఎలక్ట్రిక్ బస్సులతో సమస్య పరిష్కారం**

స్త్రీశక్తి పథకం ద్వారా ప్రభుత్వంపై రూ.3 వేల కోట్లకుపైగా భారం పడుతోంది. అయితే వెనకడుగు వేయకుండా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకొండ్ల నారాయణరావు తెలిపారు. అయితే స్త్రీశక్తి పథకంతో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, దీంతో ప్రస్తుతం ఉన్న బస్సులు సరిపోవడం లేదని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తే ఆ సమస్య తొలగిపోతుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఈ-బస్ సేవ పథకం కింద రాష్ట్రానికి 750 బస్సులను కేటాయించిందని, వీటిల్లో 300 బస్సులను జులైలోనే అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గుంటూరు, విజయవాడ, అమరావతి, తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు, కడప, అనంతపురం, కాకినాడ, రాజమండ్రిలో వీటిని ప్రవేశపెట్టినట్లు స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి ప్రతీ డిపోలోనూ ఎలక్ట్రిక్ బస్సులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికుల రద్దీని తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు ఇవి ఉపయోగపడతాయన్నారు.

# జీడీపీ.. అదుర్స్..!

**7.8 శాతంగా నమోదు**

**పుంజుకున్న ఆర్థిక పురోగతి**

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ మొదటి త్రైమాసికానికి సంబంధించిన డేటాను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. భారత స్థూల జాతీయోత్పత్తి 7.8 శాతంగా నమోదైంది. ఈ గణాంకాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన వృద్ధి రేటును అధిగమించడం విశేషం. గత ఆర్థిక సంవత్సరం ఇదే ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి రేటు 6.9 శాతంగా ఉంది. గతేడాదితో పోలిస్తే ఈసారి ఆర్థిక పురోగతి స్పష్టమైన వేగాన్ని పుంజుకుందని ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. భారత ఆర్థిక రంగానికి అనుకూలంగా ఉన్న సేవలు, తయారీ, మౌలిక వసతుల రంగాలు ఈ బలమైన వృద్ధికి ఊతమిచ్చాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం సవాళ్లు విసురుతున్నప్పటికీ, భారత్ అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# పులుల సంరక్షణకు స్టీరింగ్ కమిటీ

**మొదటి పేజీ తరువాయి...**

పనిచేయనుంది. పులుల సంఖ్య పెరగాలంటే కేవలం పులులను రక్షించడం మాత్రమే కాకుండా, వాటికి అవసరమైన ఆహార జంతువులు, నీటి వనరులు, అటవీ ఆవాసాలు కూడా సమృద్ధిగా ఉండాలి. ఈ సమగ్ర విధానానికే స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీ ప్రాధాన్యం ఇవ్వనుంది. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్‌లోని సెక్షన్ 38ఖ ప్రకారం పులుల పరిధి ఉన్న రాష్ట్రాలు ముఖ్యమంత్రి అధ్యక్షతన స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ తాజా వార్షిక నివేదిక ప్రకారం అన్ని టైగర్ రేంజ్ రాష్ట్రాల్లో ఈ కమిటీలు ఏర్పాటు అయ్యాయి. వీటి ద్వారా పులుల సంరక్షణ, రక్షణ, పర్యవేక్షణకు రాష్ట్రస్థాయిలో సమన్వయం కల్పించడంతో పాటు కమిటీలు క్రమం తప్పకుండా సమావేశమయ్యేలా ఎన్టీసీఏ రాష్ట్రాలను కోరుతోంది. కమిటీలో ముఖ్యమంత్రితో పాటు అటవీ, వన్యప్రాణి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, టైగర్ రిజర్వ్‌ల ఫీల్డ్ డైరెక్టర్లు, వన్యప్రాణి నిపుణులు, గిరిజన ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సంరక్షణ అంశాలతో పాటు అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుంది. చట్టంలోని 38ఖ ప్రకారం పులులు, కో-ప్రిడేటర్లు, ప్రే జంతువుల రక్షణ, సంరక్షణ, పర్యవేక్షణ, సమన్వయం ఈ కమిటీ ప్రధాన బాధ్యతల్లో ఉన్నాయి.

**మరింత బలమైన రక్షణ వ్యవస్థ**

దేశంలోని ఇతర టైగర్ రిజర్వుల్లో కూడా పులుల మరణాలు, అక్రమ వేట, ఆవాసాల పరిరక్షణ, గ్రామాల పునరావాసం వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పర్యవేక్షణ వ్యవస్థలు కొనసాగుతున్నాయి. ఎన్ టీ సీఏ పులుల మరణాల వివరాలను రాష్ట్రాల నుంచి సేకరించి పర్యవేక్షిస్తోంది. 2026 జాబితాలో ఎన్టీఎస్ ఆర్ లో కూడా పులి మరణానికి సంబంధించిన ఒక ఘటన నమోదైంది. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటైన స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీ ఎన్ ఎస్ టీ ఆర్ లో సంరక్షణ చర్యలకు మరింత రాజకీయ, పరిపాలనా ప్రాధాన్యం కల్పించే అవకాశం ఉంది. అటవీ శాఖతో పాటు గిరిజన సంక్షేమం, ఇతర సంబంధిత శాఖలు, నిపుణులు ఒకే వేదికపైకి రావడం ద్వారా పులుల రక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించవచ్చు. పులుల సంఖ్య పెంచడమే లక్ష్యం కాకుండా.. పులులకు సురక్షితమైన ఆవాసాలు, సమృద్ధిగా ఆహారం, మెరుగైన రక్షణ వ్యవస్థ, స్థానిక గిరిజన సమాజాల భాగస్వామ్యంతో చీూ=ను మరింత బలోపేతం చేయడమే ఈ కమిటీ ఏర్పాటులో కీలక ఉద్దేశంగా నిలవనుంది.

# పర్యావరణ నిబంధనలు పాటించాల్సిందే

**మొదటి పేజీ తరువాయి...**

భవిష్యత్తును అందించడం అందరి బాధ్యతన్నారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ఏపీవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ ఆదేశించారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# రెండేళ్లుగా ఏమీ కనుగొనలేదు

**మొదటి పేజీ తరువాయి...**

సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. రాజ్‌కెసిరెడ్డి పోలీస్ కస్టడీపై నిజంగానే సీరియస్‌గా ఉన్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ముందస్తు బెయిల్ పెండింగ్‌లో ఉండగా ప్రొడక్షన్ వారెంట్ అడిగారని, అప్పటికే కస్టడీలో ఉన్న వ్యక్తి పారిపోయే అవకాశమే లేదని స్పష్టం చేసింది. కస్టోడియల్ ఇంటరాగేషన్ కోరితే జడ్జి మీకు ప్రొడక్షన్ వారెంట్ ఇచ్చారు కదా అని న్యాయస్థానం అడిగింది. పోలీసు కస్టడీకి ప్రిపేర్ కాలేదని, కానీ జ్యుడిషియల్ కస్టడీ ఇవ్వమంటున్నారని ఇదేం ప్రవర్తన అని ప్రశ్నించింది. ప్రొడక్షన్ వారెంట్ అరెస్ట్ వారెంట్‌తో సమానమని వ్యాఖ్యానించింది.

మరోవైపు మద్యం రవాణా కేసులో రాజ్ కెసిరెడ్డి, డి. వాసుదేవరెడ్డిలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణ ప్రక్రియలో నిబంధనలను సరిగ్గా పాటించలేదనే కారణంతో హైకోర్టు ఆదేశాలను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీంతో తదుపరి విచారణను సీజేఐ ధర్మాసనం వాయిదా వేసింది. మరోవైపు మద్యం కుంభకోణం కేసు నిందితుడు ఈశ్వర్ కిరణ్‌కుమార్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. బెయిల్ ఇవ్వాలంటూ దాఖలైన పిటినషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గతంలో ఈశ్వర్ సిట్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత తనకు బెయిల్ ఇవ్వాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే ట్రయల్ కోర్టులోనే బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలన్న సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈశ్వర్ కిరణ్‌కుమార్ రెడ్డికి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. అసలేం జరిగిదంటే : లిక్కర్ స్కాంలో రూ.వేల కోట్లు కొల్లగొట్టిన వైఎస్సార్సీపీ ముఠా అందులోనే కాకుండా మద్యం రవాణా కాంట్రాక్టులోనూ దోపిడీకి తెగబడింది. బెవరేజెస్ కార్పొరేషన్ డిపోల నుంచి దుకాణాలకు మద్యం సరఫరా చేసే రవాణా కాంట్రాక్టు ఖరారు చేసే అధికారాలను జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల నుంచి తప్పించి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ ఎంపిక చేసేలా నిబంధనలు మార్చేసింది. ఆ కాంట్రాక్టును నొయిడా కేంద్రంగా పనిచేసే తమ ముసుగు సంస్థ సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు కట్టబెట్టింది. ఒక్కో మద్యం కేసుకు కిలోమీటరుకు రూ.13 చొప్పున చెల్లించే రవాణా ఛార్జీలను రూ.35కు పెంచేసి దోచుకున్నారు. ఈ మొత్తం రూ.200-400 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా గుర్తించిన సిట్ ఈ కుంభకోణంపై ఫిబ్రవరిలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది.




# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి జయ జయహే**

అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ అభిమాని ఇంజరపు బద్రి సహకారంతో , జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆళ్ళ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సినీ ఫీల్డ్ లో ఒక హీరోగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా తనకంటూ ఒక స్టైల్ ని పరిచయం చేసి అగ్ర హీరోల సైతం ఎంతో మంది అభిమానులు సంపాదించుకున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, అలాగే జనసేన పార్టీని స్థాపించి ఎన్నో కష్టాలను చూసి పార్టీని నడిపిస్తూ పార్టీని బలోపేతను చేయడమే కాకుండా కూటమి లో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అని ఈ సందర్భంగా ఆయన పార్టీ సేవలను, పార్టీ కార్యక్రమాలను, కూటమీ ప్రభుత్వంలో ఎంతో క్రియాశీల పాత్ర పోషిస్తున్న ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గుర్తు చేసుకుంటూ మాట్లాడిన అనంతరం విద్యార్థులు చదువుతోపాటు రైటింగ్ లో కూడా మొదటి స్థానంలో ఉండాలని సుమారు 300 మంది విద్యార్థులందరికీ తెలుగు, ఇంగ్లీష్, కాపీ రైటింగ్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ హాస్టల్ వార్డెన్ మరియు అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు, ఆధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయ విలువలకు ప్రతిరూపం రోశయ్య

మొదటి పేజీ తరువాయి...

కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్యులు మా ఆత్మగౌరవాన్ని గౌరవించాలని కోరారు. అందుకే తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకైన పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని అమరావతిలో రికార్డు సమయంలో ఏర్పాటు చేసుకున్నాం. అది ఒక చరిత్ర. భూమి మేం ఇచ్చాం. నిధులు ఆర్యవైశ్య సోదరులే సమకూర్చి ఏర్పాటు చేశారు. మీరు కోరుకుంటే ఐక్యతతో నిలబడతారనే దానికి ఇది నిదర్శనం. ఇప్పుడు విశాఖపట్నంలో రోశయ్య గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కూడా చరిత్రలో నిలిచిపోయే రోజు. పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి ఆర్యవైశ్య పెద్దల ఆమోదంతో 'స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్' అని పేరు పెట్టుకున్నాం. అదే విధంగా రోశయ్య గారి విగ్రహాన్ని చూసిన వెంటనే గుర్తొచ్చే పదం 'స్టేట్స్‌మన్'. అందుకే ఈ విగ్రహాన్ని 'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్‌మన్' అని పిలుద్దాం" అని ప్రతిపాదించారు. "రాజకీయ విలువల గురించి మాట్లాడాలంటే గుర్తొచ్చే పేర్లలో రోశయ్య గారు ఒకరు. నాకు ఎంతో ఇష్టమైన నాయకుడు, గొప్ప స్టేట్స్‌మన్ రోశయ్య గారు. క్రమశిక్షణ, నిజాయతీ, సబ్జెక్టుపై పట్టు, మాటల్లో మంచితనం, విమర్శల్లో పదును ఆయన ప్రత్యేకతలు. పదవులు శాశ్వతం కాదు.. ప్రజలకు చేసిన సేవే శాశ్వతం అని నమ్మిన వ్యక్తి రోశయ్య గారు. అధికారం ఉన్నప్పుడు అహంకారం ఉండదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉండేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రోశయ్య గారు మాట్లాడుతుంటే అందరూ సైలెంట్‌గా వినేవారు. ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య ఒక వారధిగా ఉండేవారు. చంద్రబాబు గారు, వైఎస్సార్ గారి మధ్య ఎప్పుడైనా




వాడివేడిగా వాదన జరిగినప్పుడు రోశయ్య గారు నిలబడి కాస్త చల్లబరిచేవారు. మరుసటి రోజు బాబుగారికి ఫోన్ చేసి 'చాలా చక్కగా వాదనలు జరిగాయి.. ఇవాళ చర్చ కొనసాగిద్దాం' అని చెప్పేవారు. రాజకీయ విభేదాలు ఉన్నా వ్యక్తిగత గౌరవాన్ని కాపాడిన నాయకుడు రోశయ్య గారు" అని అన్నారు.

**నేటి తరానికి ఆయనే స్ఫూర్తి**

"ఒక పల్లెటూరిలో సాధారణ కుటుంబంలో పుట్టారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా ఆచార్య ఎన్.జి. రంగా గారి శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. పల్లెటూరు నుంచి ఢిల్లీ వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి రోశయ్య గారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రులు మారినా ప్రతి కేబినెట్‌లో రోశయ్య గారు కొనసాగేవారు. మొదటి నుంచి చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కమిట్మెంట్‌తో పనిచేశారు. ఆస్తులు, రాజకీయ నేపథ్యం లేకపోయినా కష్టం, క్రమశిక్షణ, విలువలు ఉంటే రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని రోశయ్య గారు నిరూపించారు. ఆయన ఒక రాజకీయ పాఠశాల. నేటి తరానికి ఆయనే స్ఫూర్తి" అని అన్నారు. "విగ్రహాలు కట్టడం వలన ఏం ఉపయోగమని చాలా మంది అపోహ పడుతుంటారు. కానీ నేను యువగళం పాదయాత్ర చేసే సమయంలో తెలుగుజాతి కోసం త్యాగాలు చేసిన ఎందరో మహానుభావుల గురించి వారి విగ్రహాలను చూసే తెలుసుకున్నాను. గొప్ప వ్యక్తులకు విగ్రహాలు ఏర్పాటు చేయడం గొప్ప నివాళి. అయితే అక్కడితో ఆగకూడదు. వారి జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి. రోశయ్య గారి జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, నష్టాలు, విజయాలు నేటి తరాలకు తెలియాలి. ఆయన జీవిత చరిత్రపై పుస్తకాలు, ప్రత్యేక వీడియోలు రూపొందించి యువతకు చేరువ చేయాలి. వీటితోపాటు రోశయ్య గారి జీవిత చరిత్ర తెలిపేలా ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలి. ఆర్యవైశ్య పెద్దలంతా కలిసి ఆలోచించి మ్యూజియం కోసం స్థలం ఏర్పాటుచేయండి. కేవలం 18 నెలల్లో మ్యూజియం పూర్తి చేసి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి చేతుల మీదుగా దేశానికి అంకితం చేద్దాం. నేటి తరానికి కూడా బాల్యం నుంచే రోశయ్య గారి జీవిత చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే పాఠ్యాంశాలలో ఆయన జీవిత చరిత్ర, రాజకీయ విలువలు, సమాజ సేవ గురించి ఒక అధ్యాయం పెట్టించే బాధ్యత నాది. అలానే ఆయన అవలంబించిన రాజకీయ విలువలపై టీడీపీ క్యాడర్ ట్రైనింగ్‌లో కూడా ఒక చాప్టర్ పెట్టించే బాధ్యత పల్లా శ్రీనివాసరావు గారిది. ప్రభుత్వం, ఆర్యవైశ్య పెద్దలు కలిసి రోశయ్య గారి జీవితాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు.





### నూతన వధూవరులకు

## వైవి సుబ్బారెడ్డి ఆశీస్సులు

**విశాఖపట్నం జయ జయహే**

వైసిపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఐహెచ్ ఫారుఖీ నివాసానికి ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, ఎంపీ గొల్ల బాబురావు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫారుఖీ కుటుంబ సభ్యులు వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. ఇటీవల వివాహం జరిగిన ఐహెచ్ ఫా రుఖీ కుమార్తె, అల్లుడిని వైవీ సుబ్బారెడ్డి. కురసాల కన్నబాబు, ఎంపీ గొల్ల బాబురావు, కేకే రాజు ఆశీర్వదించారు. అనంతరం ఫారుఖీ కుటుంబ సభ్యులతో వైవీ సుబ్బారెడ్డి కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, పెడాడ రమణికుమారి, పీవీ సురేష్, రవిరాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## వీఎంఆర్‌డీఏ ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరణ

**విశాఖపట్నం (జయ జయహే)**

వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించారు. సోమవారం ఉదయం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో వీఎంఆర్‌డీఏ అదనపు కమిషనర్ దాట్ల కీర్తి పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారులు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలని సూచించారు. శాఖాపరంగా తీసుకున్న చర్యల వివరాలను నిర్దేశించిన గడువులోగా అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌కు రెండు వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఎస్టేటు అధికారి దయానిధి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## రేషన్ డీలర్లకు కిలోకు ₹3 కమిషన్ ఇవ్వాలి -- కలెక్టరేట్ వద్ద ధర్నా

**రాజమహేంద్రవరం, జయ జయహే: ఆగస్టు 31**

:తూర్పుగోదావరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, తమ సమస్యలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి వినతిపత్రం అందజేశారు.

రేషన్ డీలర్లకు ప్రస్తుతం కిలోకు ఇస్తున్న ₹1 కమిషన్‌ను ₹3కు పెంచాలని, ప్రతి రేషన్ డీలర్‌కు కనీస జీవనోపాధి కల్పించే విధంగా ఆదాయం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డోర్ డెలివరీకి అయ్యే ప్యాకింగ్, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, నూతన క్యూ ఆర్ కోడ్ విధానాన్ని పునఃపరిశీలించాలని కోరారు. క్యూ ఆర్ కోడ్‌ను రెండుసార్లు స్కాన్ చేయాల్సి రావడంతో పంపిణీలో ఆలస్యం జరిగి కార్డుదారులు, డీలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డీలర్లకు హెల్త్ కార్డులు, బీమా సదుపాయం కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. షాపుల నిర్వహణ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం వస్తున్న ఆదాయంతో రేషన్ డీలర్లు కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని సంఘం నాయకులు పేర్కొన్నారు. సగటు రేషన్ డీలర్ గౌరవంగా జీవించేలా తగిన ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వం కమిషన్‌ను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజు డి, శివప్రసాద్, ఉదయేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బుంగ రాజు, కోశాధికారి గెడ్డం పృథ్వీరాజ్, రూరల్ అధ్యక్షుడు కొమ్మిశెట్టి వీర్రాజు, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, శ్రీరంగం బాలరాజు, సవిత రమేష్, జిల్లా పరిధిలోని 13 మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లైన్‌మెన్ అప్పలనాయుడుకు ఘన సన్మానం...!

**విశాఖపట్నం, ఆగష్టు 31, జయ జయహే :**

తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్)లో దాదాపు 40 ఏళ్ల పాటు లైన్‌మెన్‌గా సేవలందించిన ఎన్. అప్పలనాయుడును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. టౌన్ కొత్త రోడ్‌లో పని చేస్తున్న అప్పలనాయుడు పదవీ విరమణ సందర్భంగా సీఎండీ సంతకంతో కూడిన సర్టిఫికెట్, వాచీ, అందజేసి జ్ఞాపిక శాలువతో సన్మానించారు. 40 ఏళ్ల సుధీర్ఘ సేవలకు గానూ అన్ని ప్రయోజనాలు కలిపి దాదాపు రూ. 87 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ మొత్తాన్ని వడ్డీల కోసం ఆశ పడి ఎవరికీ ఇవ్వొద్దని సూచించారు. జీవితాంతం ఎవరైతే అన్ని రకాలుగా చూసుకుంటారో వారికే ఈ మొత్తాన్ని అంచెలంచెలుగా ఇవ్వాలని ఉపదేశించారు. దీంతో పాటు ప్రతీ నెలా రూ. 59 వేల పెన్షన్ కూడా ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు కుటుంబ సభ్యులతో పాటు దొండపర్తి ఏడీఈ విద్యా సాగర్, ఏఈ లక్ష్మీనారాయణ, జేఏఓ సూర్యప్రకాష్, లైన్ ఇన్‌స్పెక్టర్లు గోపాలరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ డెడికేషన్ కమిషన్

## పదవీ కాలం పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

సమగ్ర, కఠినమైన అనుభవపూర్వక అధ్యయనం నిర్వహించాలని ఆదేశించింది. ఈ అధ్యయనం స్థానిక సంస్థల వారీగా బీసీల వెనుకబాటుతనం, దాని స్వభావం, స్థాయి, ప్రభావాలను అంచనా వేసేలా ఉండాలని ప్రభుత్వం పేర్కొంది. కమిషన్ వీలైనంత త్వరగా, ముఖ్యంగా 45 రోజుల్లోగా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని అప్పట్లో ప్రభుత్వం సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల గడువులు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ నివేదికకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను నిర్ణయించేందుకు ఈ కమిషన్ నివేదిక కీలకం కానుంది.

**గడువు ముగుస్తున్నా.. వరుసగా పొడిగింపులు**

అయితే 45 రోజుల గడువులో కమిషన్ తన పూర్తి నివేదికను సమర్పించలేకపోయింది. దీంతో ప్రభుత్వం దశలవారీగా కమిషన్‌కు గడువును పొడిగిస్తూ వచ్చింది. మే 13న, జూన్ 22న, ఆగస్టు 4న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా ఆగస్టు 31 వరకు నివేదిక సమర్పించేందుకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువు ముగియనున్న నేపథ్యంలో మరోసారి ప్రభుత్వం సమీక్షించి కమిషన్ పదవీకాలాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో కమిషన్‌కు సంబంధించిన స్టాట్యూటరీ డ్యూటీస్, బాధ్యతలు, తదుపరి అవసరమైన చర్యలు పూర్తి చేసేందుకు సెప్టెంబర్ 30 వరకు సమయం ఇచ్చినట్లు స్పష్టం చేసింది. అంటే కేవలం నివేదిక సమర్పణకే కాకుండా, కమిషన్‌కు అప్పగించిన చట్టపరమైన విధులు, ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈ పొడిగింపు ఉపయోగపడనుంది.

**స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లే కీలకం**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాల్సిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలంటే ప్రత్యేక కమిషన్ ద్వారా సమకాలీన, వాస్తవ ఆధారిత అధ్యయనం నిర్వహించాల్సి ఉంటుంది. ఆ అధ్యయనం ఆధారంగా స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించాల్సి ఉంటుంది. ఇదే నేపథ్యంలో రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఏర్పాటైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు అవసరమైన ప్రామాణిక సమాచారాన్ని సేకరించడం, బీసీల సామాజిక-ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయడం, స్థానిక సంస్థల వారీగా వెనుకబాటుతనాన్ని అంచనా వేయడం కమిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది.

**నివేదికపై ఉత్కంఠ.. ప్రభుత్వానికి ఎప్పుడు?**

కమిషన్ ఇప్పటికే తన అధ్యయన ప్రక్రియను కొనసాగిస్తోంది. ఈ మధ్యకాలంలో నివేదిక సమర్పణపై కమిషన్ నుంచి ప్రభుత్వానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. తాజాగా కమిషన్ పదవీకాలాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగించడంతో ఇప్పుడు నివేదిక ఎప్పుడు సమర్పిస్తుంది? నివేదికలో ఏ అంశాలను సిఫార్సు చేస్తుంది? స్థానిక సంస్థల వారీగా బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి ప్రతిపాదనలు చేస్తుంది? అన్నదానిపై ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో కూడా కమిషన్ సమగ్ర నివేదికను సమర్పించే ప్రక్రియకు కొనసాగింపు ఇచ్చింది. దీంతో సెప్టెంబర్ నెలలో కమిషన్ నివేదిక సమర్పణకు మరింత వేగం పెరిగే అవకాశం ఉంది. నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం దానిని పరిశీలించి, చట్టపరమైన నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.

**బీసీ రిజర్వేషన్ల ఖరారుకు కీలక దశ**

ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయంగా, పరిపాలనా పరంగా ఆసక్తి పెరిగిన సమయంలో డెడికేటెడ్ కమిషన్ గడువు మరోసారి పొడిగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీ రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో కమిషన్ నివేదిక కీలక ఆధారంగా మారనుంది. అందువల్ల సెప్టెంబర్ 30లోపు కమిషన్ తన ప్రక్రియను పూర్తి చేసి నివేదిక ఇస్తుందా? ఆ తర్వాత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. మొత్తంగా చూస్తే.. ఫిబ్రవరిలో 45 రోజుల గడువుతో ప్రారంభమైన డెడికేటెడ్ కమిషన్ ప్రక్రియ.. వరుసగా గడువులు పొడిగిస్తూ సెప్టెంబర్ 30 వరకు చేరింది. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లకు అత్యంత కీలకమైన ఈ కమిషన్ నివేదిక కోసం ఇప్పుడు ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, బీసీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

### కదులుతున్న బస్సులో

## బాలికపై రేప్

**ఢిల్లీలో దారుణ సామూహిక అత్యాచారం**

**డ్రైవర్, కండక్టర్ అరెస్ట్.. బస్సును సీజ్ చేసిన పోలీసులు**

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**



దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి నిర్భయ తరహా ఘోర ఘటన చోటుచేసుకుని తీవ్ర కలకలం రేపింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల 11వ తరగతి బాలికపై కదులుతున్న స్లీపర్ బస్సులో డ్రైవర్, కండక్టర్ అత్యంత కిరాతకంగా సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. చదువు విషయంలో తల్లి తిట్టడంతో ఆగస్టు 4న ఇంట్లోంచి బయటకు వచ్చిన ఆ బాలిక, నోయిడాలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ఘాతకం జరిగింది. డ్రైవర్, కండక్టర్ల మాయమాటలు నమ్మి బస్సు ఎక్కడంతో ఈ దారుణం చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా గ్రేటర్ నోయిడాలోని పరి చౌక్ వద్ద ఆగిపోయిన బాలిక, ఖాళీగా వస్తున్న స్లీపర్ బస్సును ఆపింది. మరమ్మతులు ముగించుకుని వస్తున్న ఆ బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకున్న డ్రైవర్, కండక్టర్లు ఆమెకు మాయమాటలు చెప్పి లోపలికి ఎక్కించుకున్నారు. అనంతరం ఆమెను బెదిరించి ఇద్దరూ దారుణానికి ఒడిగట్టారు. ఈ విషయాన్ని బయటకు చెబితే ప్రాణాలు తీస్తామని హెచ్చరిస్తూ కశ్మీరీ గేట్ ఐఎస్‌బీటీ సమీపంలో ఆమెను దింపి వెళ్లిపోయారు. బాధితురాలు వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేయడంతో ఈ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వేగంగా స్పందించి నిందితులైన డ్రైవర్, కండక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆధారాలు సేకరించడానికి మరియు ఫోరెన్సిక్ పరీక్షల నిమిత్తం ఆ స్లీపర్ బస్సును అధికారులు సీజ్ చేశారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించి, నిందితులపై కఠిన చట్టాల కింద చర్యలు చేపడుతున్నారు.

# వాణిజ్యానికి అతీతంగా భారత్-ఉజ్బెక్ వ్యూహాత్మక కలయిక

(ప్రతాప్)

భారత్--ఉజ్బెకిస్తాన్ సంబంధాలు ఇప్పుడు ఒక కీలకమైన కొత్త దశలోకి ప్రవేశించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉజ్బెకిస్తాన్ పర్యటన సందర్భంగా ఇరు దేశాలు తమ సంబంధాలను 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచడం, 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఐదు బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం ప్రాధాన్యమైన పరిణామం. ఇది కేవలం దౌత్యపరమైన హోదా మార్పు కాదు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, అత్యవసర ఖనిజాలు, రక్షణ, సాంకేతికత, ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి అనేక రంగాలను ఒకే వ్యూహాత్మక చట్రంలోకి తీసుకురావాలన్న సంకల్పానికి ఇది సంకేతం.



ఇరు దేశాల మధ్య వాణిజ్యం ఇప్పటికే ఒక బిలియన్ డాలర్లను దాటింది. దానిని 2030 నాటికి ఐదు బిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యం ఆశావహమైనదే అయినా, దాన్ని సాధించేందుకు అవసరమైన కార్యాచరణకు కూడా ఈ పర్యటనలో ప్రాధాన్యం లభించింది. మార్కెట్ ప్రవేశానికి ఉన్న అడ్డంకులను తొలగించడం, వాణిజ్య పరిధిని విస్తరించడం, పెట్టుబడి అవరోధాలను తగ్గించడం, బ్యాంకింగ్, చెల్లింపుల వ్యవస్థలను మెరుగుపరచడం, రవాణా అను-సంధానాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై ఇరు దేశాలు దృష్టి పెట్టాయి. ఉత్పత్తుల పరిధిని విస్తరించడంతోపాటు విద్యుత్ పరికరాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, వాహనాలు, ఔషధాల రంగాల్లో వ్యాపార సంబంధాలను మరింత పెంచాలని నిర్ణయించాయి.

వాణిజ్య విస్తరణకు మరో ముఖ్యమైన అడుగు ఉజ్బెకిస్తాన్--భారత్ ప్రాధాన్య వాణిజ్య ఒప్పందంపై జరిగిన సంయుక్త సాధ్యాసాధ్యత అధ్యయనం. ఆ అధ్యయనం పూర్తయిన నేపథ్యంలో తదుపరి చర్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిశీలించాలని ఇరు దేశాలు సంబంధిత శాఖలను ఆదేశించాయి. ఇది భవిష్యత్‌లో రెండు దేశాల వ్యాపారాలకు మరింత సులభమైన మార్కెట్ ప్రవేశానికి మార్గం సుగమం చేయగలదు.

ఈ భాగస్వామ్యంలో ఇంధన భద్రత అత్యంత కీలకమైన అంశం. ఉజ్బెకిస్తాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేసే ఏర్పాటుపై గణనీయమైన పురోగతి సాధించామని ఇరు దేశాలు గుర్తించాయి. శాంతియుత అణుశక్తి వినియోగంలో సహకారాన్ని మరింత విస్తరించాలన్న ఆసక్తిని కూడా వ్యక్తం చేశాయి. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చుకోవడంతోపాటు ఇంధన వనరులను విభిన్నీకరించుకోవాల్సిన భారత్‌కు ఇది వ్యూహాత్మకంగా ఉపయోగపడగలదు. అయితే యురేనియం సరఫరా విషయంలో ఇప్పటికే పూర్తిస్థాయి దీర్ఘకాలిక సరఫరా ఒప్పందం అమలులోకి వచ్చిందని కాకుండా, దానికి సంబంధించిన ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయని చూడాలి.

అత్యవసర, వ్యూహాత్మక ఖనిజాల రంగం ఈ భాగస్వామ్యానికి మరో కీలకమైన పునాది. భవిష్యత్ తయారీ పరిశ్రమ, విద్యుత్ వాహనాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన పరికరాలు, రక్షణ సాంకేతికత వంటి రంగాలకు అవసరమైన ఖనిజాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో భౌగోళిక అన్వేషణ, ఖనిజాల తవ్వకం, శుద్ధి, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, పునర్వినియోగం వంటి రంగాల్లో సంయుక్త ప్రాజెక్టులను చేపట్టాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఉజ్బెకిస్తాన్‌లోని ఖనిజ నిక్షేపాల అభివృద్ధిలో భారత సంస్థలు పాల్గొనే అవకాశాలను కూడా పరిశీలించనున్నారు. ఇది భారత్‌కు సరఫరా గొలుసులను విస్తరించుకునే అవకాశం కల్పిస్తే, ఉజ్బెకిస్తాన్‌కు పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, విలువ ఆధారిత పరిశ్రమలను ఆకర్షించే అవకాశం కల్పిస్తుంది.

రవాణా, అనుసంధానం కూడా ఐదు బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యానికి కీలకం. భౌగోళికంగా మధ్య ఆసియాలోని ఉజ్బెకిస్తాన్‌తో వాణిజ్యాన్ని పెంచాలంటే రవాణా వ్యయం, సరకు రవాణా సమయం తగ్గడం అత్యవసరం. అందుకే బహుళ రవాణా మార్గాలు, సరకు రవాణా మార్గాలు, లాజిస్టిక్స్ అనుసంధానాన్ని మెరుగుపరచడానికి ఇరు దేశాలు కట్టుబడ్డాయి. రవాణా ఖర్చులను తగ్గించేందుకు సరకు రవాణాను పునరుద్ధరించే చర్యలపైనా దృష్టి పెట్టాయి. రహదారి నిర్మాణం, మౌలిక వసతుల ఆధునీకరణలోనూ పరస్పర సహకారానికి అవకాశాలను పరిశీలించనున్నాయి.

డిజిటల్ రంగంలోనూ ఈ భాగస్వామ్యం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారత డిజిటల్ ప్రజా మౌలిక వసతుల అనుభవాన్ని ఉజ్బెకిస్తాన్‌తో పంచుకోవడం ద్వారా డిజిటల్ వాణిజ్యం, చిన్న--మధ్యతరహా పరిశ్రమలకు సాంకేతిక వేదికలు, చెల్లింపుల వ్యవస్థలు మరింత బలపడే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత యూపీఐ యాప్‌లు ఉజ్బెకిస్తాన్ జాతీయ క్యూఆర్ వ్యవస్థను స్కాన్ చేసి అక్కడి వ్యాపారులకు చెల్లింపులు చేయగలిగేలా వాణిజ్య ఒప్పందం కుదరడం ప్రజల మధ్య ఆర్థిక లావాదేవీలను సులభతరం చేసే ముఖ్యమైన ముందడుగు.

కృత్రిమ మేధస్సు, సమాచార సాంకేతికత, అంతరిక్ష పరిశోధన వంటి ఆధునిక రంగాల్లోనూ సహకారాన్ని విస్తరించాలన్న నిర్ణయం భవిష్యత్ సంబంధాలకు కొత్త కోణాన్ని ఇస్తోంది. 2019లో భారత సాంకేతిక పార్కుల సహకారంతో తాష్కెంట్‌లో ఏర్పడిన తొలి సమాచార సాంకేతిక పార్కు ఇప్పటికే రెండు దేశాల సాంకేతిక సహకారానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ఇప్పుడు సాంకేతిక పార్కులు, సంస్థలు, నూతన సంస్థలు, విద్యాసంస్థల మధ్య సంబంధాలను మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు సిద్ధమవుతున్నాయి.

రక్షణ, భద్రతా సహకారం కూడా ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో ముఖ్యమైన స్థానం పొందింది. ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాలు, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు సమాచార మార్పిడి, శిక్షణ, భద్రతా సంస్థల మధ్య సహకారాన్ని పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. రక్షణ పరిశ్రమలో కొత్త సహకార అవకాశాలను అన్వేషించడంతోపాటు, 2026 ఏప్రిల్‌లో ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన 'దస్లిక్' సంయుక్త సైనిక విన్యాసాన్ని కూడా ఇరు దేశాల నాయకులు ప్రస్తావించారు.

ఆరోగ్యం, ఔషధాలు, వ్యవసాయం కూడా ఈ భాగస్వామ్యానికి ప్రత్యక్ష ప్రజా ప్రయోజనాన్ని అందించే రంగాలు. ఉజ్బెకిస్తాన్‌లో భారత ఔషధ సంస్థలకు మరిన్ని అవకాశాలు లభించడంతోపాటు, కొత్త వైద్య కేంద్రాలు, ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలు, సంయుక్త ఔషధ తయారీ సంస్థలను ఏర్పాటు చేసే అవకాశాలను ఇరు దేశాలు ప్రోత్సహిస్తున్నాయి. తాష్కెంట్ ఔషధ పరిశ్రమ సముదాయాన్ని పెట్టుబడులు, సాంకేతిక బదిలీ, స్థానిక తయారీకి వేదికగా ఉపయోగించుకోవాలన్న ఆలోచన కూడా ముందుకు వచ్చింది.

వ్యవసాయ రంగంలోనూ విలువ ఆధారిత సరఫరా గొలుసులు, ఎగుమతి సామర్థ్యాల పెంపు, వనరుల సమర్థ వినియోగం, వ్యవసాయ సాంకేతికత వంటి అంశాల్లో సహకారానికి అవకాశం ఉంది. ఇది రెండు దేశాల ఆహార భద్రతకు మాత్రమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తుల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడానికి కూడా ఉపయోగపడుతుంది.

ఈ భాగస్వామ్యానికి ఆర్థిక రంగంతో పాటు మానవ సంబంధాల బలం కూడా ఉంది. ఉన్నత విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, సాంస్కృతిక మార్పిడి, పర్యాటకం, సంప్రదాయ వైద్యం వంటి రంగాల్లో కుదిరిన ఒప్పందాలు ప్రజల మధ్య సంబంధాలను మరింత గాఢం చేయగలవు. ఉజ్బెక్ విద్యార్థులకు లాల్ బహదూర్ శాస్త్రి హిందీ భాషా విద్యావేతనాలు, తాష్కెంట్‌లో సంస్కృత అధ్యాపక పీఠం ఏర్పాటు వంటి నిర్ణయాలు ఈ సంబంధాలకు సాంస్కృతిక లోతును జోడిస్తున్నాయి. ఫయాజ్ తేపా, కరా తేపా వంటి పురాతన బౌద్ధ ప్రదేశాల పరిరక్షణకు సహకరించాలన్న నిర్ణయం రెండు దేశాల శతాబ్దాల నాటి నాగరికతా సంబంధాలను కూడా ప్రతిబింబిస్తోంది.

పర్యావరణ సహకారంలోనూ ఒక ముఖ్యమైన నిర్ణయం వెలువడింది. అరల్ సముద్ర ప్రాంత పునరుద్ధరణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలకు భారత్ ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ప్రకటించింది. ఇది ఆర్థిక సహాయానికి మించి, పర్యావరణ పరిరక్షణలో పరస్పర అనుభవాలను పంచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

ఈ సమగ్ర సహకారానికి సంస్థాగత పర్యవేక్షణ కల్పించడం కూడా అత్యంత ముఖ్యమైన పరిణామం. ఒప్పందాల అమలును పర్యవేక్షించేందుకు విదేశాంగ మంత్రుల నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, అంతర్ ప్రభుత్వ కమిషన్‌ను మంత్రి స్థాయికి పెంచాలని నిర్ణయించారు. దీంతో కుదిరిన ఒప్పందాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, వాటి అమలుకు నిరంతర రాజకీయ పర్యవేక్షణ లభించే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే, భారత్--ఉజ్బెకిస్తాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాల విస్తృత వేదిక. భారత్‌కు కొత్త మార్కెట్లు, పెట్టుబడి అవకాశాలు, అత్యవసర ఖనిజాల ప్రాప్తి, ఇంధన సహకారం, మధ్య ఆసియాతో మెరుగైన అనుసంధానం, రక్షణ--భద్రతా సహకారం లభించవచ్చు. ఉజ్బెకిస్తాన్‌కు భారత విస్తృత మార్కెట్, పెట్టుబడులు, ఔషధాలు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల అనుభవం అందుబాటులోకి వస్తాయి.

అయితే ఐదు బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం స్వయంగా నెరవేరదు. మార్కెట్ అడ్డంకుల తొలగింపు, రవాణా వ్యయాల తగ్గింపు, బ్యాంకింగ్--చెల్లింపుల సౌలభ్యం, ప్రైవేటు రంగం చురుకైన భాగస్వామ్యం, పెట్టుబడుల వేగవంతమైన అమలు, కుదిరిన ఒప్పందాలను కార్యరూపంలోకి తీసుకురావడం కీలకం. ఈ అంశాల్లో పురోగతి సాధించగలిగితే, 2030 నాటికి ఐదు బిలియన్ డాలర్ల లక్ష్యం కేవలం వాణిజ్య గణాంకం కాకుండా, మధ్య ఆసియాలో భారత్ ఆర్థిక, సాంకేతిక, వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఒక కొత్త ప్రమాణంగా నిలవగలదు.

భారత్--ఉజ్బెకిస్తాన్ బంధం ఇక కేవలం స్నేహ సంబంధం కాదు; ఇంధనం నుంచి సాంకేతికత వరకు, వాణిజ్యం నుంచి భద్రత వరకు, విద్య నుంచి పర్యావరణం వరకు విస్తరిస్తున్న దీర్ఘకాలిక భాగస్వామ్యం. ఈ కొత్త అధ్యాయానికి అసలు పరీక్ష ఇప్పుడు ఒప్పందాల సంఖ్యలో కాదు---వాటి ఫలితాలు ప్రజల జీవితాల్లో, వ్యాపారాల్లో, పరిశ్రమల్లో ఎంత స్పష్టంగా కనిపిస్తాయన్నదిలో ఉంది.

# పునరుత్పాదక శక్తితో నవభారత నిర్మాణం

(ప్రతాప్)

**విద్యుత్ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న వేళ భారత్ పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా ముందుకు సాగడం ఆశాజనక పరిణామం. టైమ్స్ ఆఫ్ ఇండియా తాజా నివేదిక ప్రకారం 2026 జూలైలో దేశ విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక ఇంధన వనరుల వాటా దాదాపు 20 శాతానికి చేరింది. సౌర, పవన, బయోమాస్ వనరుల నుంచి 36,355 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కాగా, మొత్తం 1,81,790 మెగావాట్ల ఉత్పత్తిలో ఇది 19.9 శాతం. గత ఏడాది ఇదే నెలలో ఈ వాటా 16.9 శాతం మాత్రమే. ఏడాదిలోనే పచ్చ విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పెరగడం దేశ ఇంధన రంగంలో వస్తున్న మార్పుకు నిదర్శనం.**



భారత్ విద్యుత్ అవసరాల పరిమాణం ఎంత పెద్దదో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2025--26లో దేశ విద్యుత్ శక్తి అవసరం 17,07,493 బిలియన్ యూనిట్లు కాగా, అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 17,06,985 బిలియన్ యూనిట్లు. అదే ఏడాది గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 245.4 గిగావాట్లకు చేరింది. రాబోయే సంవత్సరాల్లో పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, విద్యుత్ వాహనాల వినియోగం పెరుగుదలతో విద్యుత్ అవసరం మరింత వేగంగా పెరగనుంది. 2030--31 నాటికి దేశ విద్యుత్ అవసరం 23,77,646 మిలియన్ యూనిట్లకు చేరుతుందని అంచనాలు చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలో పచ్చశక్తి విస్తరణ కేవలం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం కాదు; దేశ ఇంధన భద్రతకు కూడా అత్యవసరం. 2026 జూలై నాటికి భారత్ మొత్తం విద్యుత్ స్థాపిత సామర్థ్యం సుమారు 552 గిగావాట్లు కాగా, నాన్-ఫాసిల్ లేదా శిలాజేతర ఇంధనాల ఆధారిత సామర్థ్యం 300.5 గిగావాట్లకు చేరింది. ఇందులో సౌర విద్యుత్ 164.6 గిగావాట్లు, పవన విద్యుత్ 58.1 గిగావాట్లు, జల విద్యుత్ 57.2 గిగావాట్లు ఉన్నాయి. అంటే 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర విద్యుత్ సామర్థ్యం సాధించాలన్న లక్ష్యంలో భారత్ ఇప్పటికే సగానికి మించి ముందుకు సాగింది.

వాతావరణ మార్పులపై పోరాటంలో భాగంగా భారత్ 2030 నాటికి తన విద్యుత్ స్థాపిత సామర్థ్యంలో 50 శాతం శిలాజేతర ఇంధనాల నుంచి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో ఆర్థిక వ్యవస్థలో ఉద్గారాల తీవ్రతను 2005 స్థాయితో పోలిస్తే 45 శాతం తగ్గించడం, 2070 నాటికి కార్బన్ ఉద్గారాల నికర శూన్య స్థితి సాధించడం వంటి దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఇవి కేవలం అంతర్జాతీయ వేదికలపై ప్రకటించిన లక్ష్యాలుగా మిగలకుండా వాటి అమలుకు భారీ పెట్టుబడులు, మౌలిక వసతులు అవసరం.

ప్రభుత్వం ఈ మార్పుకు అనేక కార్యక్రమాలను చేపడుతోంది. ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత్ బిజ్లీ యోజన ద్వారా కోటి ఇళ్లపై పైకప్పు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రైతుల కోసం ప్రధానమంత్రి కుసుమ్ పథకం, భారీ సౌర విద్యుత్ పార్కులు, పునరుత్పాదక ఇంధన పార్కులు, హరిత ఇంధన ప్రసార మార్గాలు, దేశీయ సౌర పీవీ తయారీకి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు వంటి చర్యలు వేగం పుంజుకున్నాయి. జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ ద్వారా పరిశ్రమలు, రవాణా, ఎరువుల రంగాల్లో శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోంది.

అయితే లక్ష్యాలను సాధించడం అంత సులభం కాదు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి వాతావరణ పరిస్థితులపై ఆధారపడుతుంది. అందువల్ల ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను అవసరమైన సమయంలో వినియోగించేందుకు భారీ స్థాయిలో బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, పంప్డ్ స్టోరేజ్, ఆధునిక ప్రసార వ్యవస్థలు, స్మార్ట్ గ్రిడ్లు అవసరం. అదే సమయంలో భూమి లభ్యత, ప్రసార మౌలిక వసతులు, పర్యావరణ అనుమతులు, పెట్టుబడుల సమీకరణ వంటి అంశాలపై కూడా సమగ్ర దృష్టి అవసరం.

పచ్చశక్తి విస్తరణలో మరో ముఖ్యమైన అంశం ప్రజల భాగస్వామ్యం. ఇళ్లపై సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేయడం నుంచి విద్యుత్ పొదుపు వరకు ప్రతి కుటుంబం తన వంతు పాత్ర పోషించాలి. పరిశ్రమలు శక్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలి. రాష్ట్రాలు కూడా తమ స్థానిక వనరులకు అనుగుణంగా సౌర, పవన, జల విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహించాలి.

భారత్ ముందున్న సవాలు కేవలం ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి చేయడం కాదు; చౌకగా, నిరంతరాయంగా, పర్యావరణహితంగా విద్యుత్ అందించడం. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర సామర్థ్యాన్ని, 2070 నాటికి నికర శూన్య ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రభుత్వంతో పాటు పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలి. పచ్చశక్తి విప్లవం విజయవంతమైతే అది కేవలం విద్యుత్ రంగాన్నే మార్చదు---భారత్ ఆర్థిక వ్యవస్థను, ఇంధన భద్రతను, పర్యావరణ భవిష్యత్తును కూడా మార్చగలదు.




## గిరిజనలు అంటే అంత అలుసా...!

### మారిక వలస గురుకుల పాఠశాల కోసం ఆందోళన ఉధృతం

విశాఖపట్నం, ఆగష్టు 31, జయ జయహే

ఆదివాసి విద్యార్థులు అంటే అంత అలుసు కాదని ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, జడ్పీ చైర్ పర్సన్ జే సుభద్ర, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,సిపిఎం జీవీఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ గంగారావు అన్నారు. గిరిజన గురుకుల బాలురు ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద వైసీపీ నాయకులతో పాటు ప్రజా సంఘాలు విద్యార్థులు తల్లిదండ్రులు కలసి సంయుక్తంగా సోమవారం ధర్నా నిర్వహించారు. మారికవలస గురుకుల పాఠశాలను ఇక్కడే కొనసాగించాలని, జీవో నెంబర్ 69 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన నిర్వహించారు. ఉదయమే ప్రారంభమైన ఈ ధర్నా చిరుజల్లు పడుతున్న వెనుతిరగలేదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థులన్న వారు చదువులున్న లెక్కలేకుందన్నారు. ఒక్క సిఓఈ కోసం రెండు గురుకులను నాసినం నిర్వీరియం చేయడం సరి కాదన్నారు. అర్ధరాత్రి తల్లిదండ్రులు అనుమతి లేకుండా చిన్నారులను అవమానకర రితులో తరలించడం సరికాదన్నారు. ఇందుకు బాధ్యతలను అధికారులు పై ఎస్ సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ పాఠశాలలకు తరలించిన విద్యార్థుల ను వెనకు తీసుకు రావలన్నారు. విద్యాశాఖ మంత్రి, గిరిజన శాఖ మంత్రులు వెంటనే స్పందించి గిరిజన బిడ్డలకు న్యాయం చేయాలని కోరారు. వీరికి అన్యాయం చేస్తే చరిత్ర హినూలుగా మిగులు పోతారని హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు రాజకీయపక్షలు, విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాలు, తల్లిదండ్రులు ఆధ్వర్యంలో ఆందోళన మారేంత తీవ్ర తరం చేస్తామని స్పష్టం చేశారు. ఆందోళన కారులు వద్దకు ఆర్డీఓ సంగీత మాథుర్,పోలిస్ ఏసీపీ వెంకటరావు, అప్పలరాజు లు వచ్చి చర్చలకు రావాలని ఆహ్వానిచ్చగా ఆమె ఆందోళన స్థలం కు వచ్చి విద్యార్థుల సమస్య లు పై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కు విద్య శాఖ మంత్రికీ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎసఆర్సిపి సుబ్రహ్మణ్యం, వైఎసఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి తడభానికి సురేష్ కుమార్, స్త్రషిషె మాజీ చైర్పర్సన్ శోభ స్వాతి రాణి, ఎసఎఫఐ నాయకులు అజయ్, ప్రగతి, పలువురు గిరిజన నాయుకులు పాల్గొన్నారు. అలాగే ధర్నాకు మద్దతూ తెలిపేందుకు సిద్దమైన ఏపీ గిరిజన సంఘ నాయుకులు అప్పల నర్స, సీఐటీయూ నాయుకులు రాజకుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# విస్తరణ దిశగా డీజీ రైతు బజార్ సేవలు






### - రైతుకు రొక్కం...వినియోగదారుల ఒణక్కం....!
### - డీజీ రైతు బజార్‌తో...ఇంటి వద్దకే సరకులు
### - సత్ఫలితాలిస్తున్న డీజీ రైతు బజార్ సేవలు

**విశాఖపట్నం, ఆగస్టు 31, జయ జయహే**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రజలకు చౌకగా నాణ్యమైన కూరగాయలు, పండ్లు వంటి సరకులు అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డీజీ బజార్ సత్ఫలితాలనిస్తోంది. అటు రైతు సంక్షేమం..ఇటు నాణ్యమైన సరకులు సరసమైన ధరలకే వినియోగదారులకు అందిస్తున్న ఈ డీజీ బజార్‌తో విశాఖ వంటి మహా నగరాల్లో ఎంతో ఉపయోగమేనని వినియోగదారులు చెబుతున్నారు. విశాఖ కేంద్రంగా 8నెలల క్రితం ఆన్‌లైన్‌లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటైన ఈ డీజీ బజార్ సేవలకు నగర వాసులు ఇప్పుడు దాసోహమయ్యారు. డీజీ రైతు బజార్ అనేది వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం, ఆప్కో చేనేత శాఖతో పాటు అన్ని రైతు బజార్లతో కలిసి పని చేస్తోంది. ఇతర శాఖలు కూడా డీజీ రైతు బజార్‌తో అనుసంధానం కావడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. సుమారు 61 లక్షల మందికి పైగా డీజీ బజార్ వెబ్‌సైట్‌ను సందర్శించారు. దాదాపు 20 లక్షల మందికి పైగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. రోజూ 20 వేల మంది తమ తమ నగరాల్లో ఈ ఆన్‌లైన్ సేవలు ఎప్పుడెప్పుడు అందుబాట్లోకి వస్తాయా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రోజూ వెయ్యికి పైగా ఆర్డర్లు వస్తున్నాయి. అలా ఇప్పటి వరకూ దాదాపు17వేలకు పైగా ఆర్డర్లు స్వీకరించి అధికారులు సేవలందించారు. సుమారు 150 మంది ఉద్యోగులు ఈ విభాగంలో పని చేస్తున్నారు. ఇప్పటికే 2,120 మంది రైతులు డీజీ బజార్ ద్వారా సరకుల్ని విక్రయించి లబ్ధి పొందారు. ప్రభుత్వం కియోస్క్ స్టోర్లు, మొబైల్ డీజీ రైతు బజార్ సేవల్ని మరింత విస్తరించేందుకు యోచిస్తోంది. కొత్త కొత్త కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, వీధి స్థాయి ప్రాంతాలన్నింటినీ కవర్ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇంకో రకంగా చెప్పాలంటే స్థానికంగా రైతు బజార్ అందుబాట్లో లేనివారికి ఈ డీజీ రైతుబజార్ ఒక సూపర్ మార్కెట్ అని చెప్పుకోవచ్చు. ఈ వ్యవస్థ ఒక స్పష్టమైన విధానంతో ఏర్పాటైందని, కొనుగోలు దారుల్ని తృప్తి పరిచేలా డబుల్ గ్రేడింగ్ చేసి, తాజా ఉత్పత్తుల్నే రైతు బజార్ ధరలకే వినియోగదారులకు సరఫరా చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు చెబుతున్నారు. కార్యకలాపాలు ప్రారంభించిన 8 నెలల వ్యవధిలోనే మార్కెట్లో ఈ బజార్ అద్భుత ఫలితాలనిచ్చింది. దీని ఫలితంగా గ్రామీణ రైతుల కోసం సేకరణ కేంద్రాల్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కేంద్రాలు నేరుగా రైతుల నుంచి ఉత్పత్తుల్ని సేకరించి, నాణ్యత ఆధారంగా గ్రేడింగ్ చేసి, అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తుల్ని తమ వేదిక ద్వారా వినియోగదారులకు సరఫరా చేస్తాయని డీజీ బజార్ డైరెక్టర్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### - అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ హెచ్చరిక
### - అక్టోబర్ 3న తుది ప్రచురణ వరకు అప్రమత్తంగా పనిచేయాలని నిర్దేశం

**విశాఖపట్నం, ఆగస్టు 31, జయ జయహే**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎసఐఆర్) ప్రక్రియలో అధికారులు మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నోటీసుల జారీ, హియరింగ్‌ల నిర్వహణ, క్లెయిమ్స్ పెండింగ్ తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 27 నుంచి 31 వరకు హియరింగ్ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కువ పురోగతి సాధించిన ఏఈఆర్‌వోలతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌వోలు, ఏఆర్‌వోలతో సమన్వయం చేసుకుని వేగంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తక్కువ పురోగతి సాధించిన అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తీరు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జారీ చేసిన నోటీసులకు ఎప్పటికప్పుడు హియరింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈఆర్‌వోలు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఏఆర్‌వోలను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం, నిస్తేజాన్ని వీడాలని స్పష్టం చేశారు. అన్నింటినీ కలెక్టరే దగ్గరుండి పర్యవేక్షించాలనే భావన నుంచి అధికారులు బయటకు రావాలని, జిల్లా స్థాయిలోని ఉన్నతాధికారులు బాధ్యత తీసుకుని నాయకత్వం వహించాలని సూచించారు. ఈ సమీక్ష అనంతరం ప్రతి ఒక్కరూ 50 శాతానికి మించి పురోగతి సాధించేలా పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, అదనపు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# 'స్టాట్యూ ఆఫ్ స్టేట్స్ మెన్'గా మాజీ సీఎం రోశయ్య

### ఆ పేరు ప్రతిపాదించిన మంత్రి లోకేష్
### విశాఖలో రోశయ్య కాంస్య విగ్రహావిష్కరణ

**విశాఖపట్నం, ఆగస్టు 31, జయ జయహే**

దివంగత రోశయ్య రాజకీయాల్లో ఎంతో ఎత్తుకు ఎదిగిన మహోన్నత రాజకీయ వేత్త అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సిరిపురం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం వాల్తేర్ క్లబ్ సమావేశ మందిరంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో రాష్ట్ర విద్య, ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విజయవాడలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్' అని నామకరణ చేసినట్టుగానే, రోశయ్య గౌరవార్థం ఆయన విగ్రహానికి 'స్టాచ్యూ ఆఫ్ స్టేట్స్ మెన' అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఆయన రాజకీయ ప్రయాణం, ఆయన పట్టుదల, విలువలకు కట్టుబడి ఉన్న విధానం నేటి యువతరానికి, ప్రజాప్రతినిధులకు ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. అందుకే వారి కుటుంబ సభ్యులు, వైశ్య సంఘ ప్రతినిధులు, కోరిన వెంటనే రాజకీయాలకు అతీతంగా వారి విగ్రహం ఏర్పాటుకు అనుమతించడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాల్లో రోశయ్య జీవిత చరిత్ర, తెలుగు సమాజానికి ఆయన చేసిన సేవలు, త్యాగాల గురించి ప్రత్యేక చాప్టర్ చేర్చే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. రోశయ్య సేవలు రాబోయే తరాలకు గుర్తుండిపోయేలా ఆయన జ్ఞాపకాలతో కూడిన ఒక అద్భుతమైన ఎక్స్పీరియన్షియల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన జీవిత చరిత్రతో కూడిన పుస్తకాలను రచించాలని పిలుపునిచ్చారు. రాబోయే 18 నెలల కాలంలో లొకేషన్ ఎంపిక, ఇతర పనులను పూర్తి చేసి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ మ్యూజియాన్ని జాతికి అంకితం చేసేలా వైశ్య సంఘ పెద్దలు, కుటుంబ సభ్యులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యతో ఉన్న అనుబంధాన్ని, ఆయన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి టి.జి. వెంకటేష్‌కి మంత్రివర్గంలో స్థానం కల్పించి, ఎంతగానో ప్రోత్సహించారని, ఆర్య వైశ్యుల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. రోశయ్య కేవలం ఒక్క రంగానికే పరిమితం కాకుండా, పార్టీలకి అతీతంగా అందరినీ కలుపుకొనిపోయే గొప్ప మనసున్న నాయకుడని కొనియాడారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆర్య వైశ్యులకు తగిన ప్రాధాన్యత లభించిందని, ఎంతో కీలకమైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖను వైశ్య సామాజికవర్గానికి కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం లోక్‌సభ సభ్యులు ఎం. శ్రీ భరత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జి. రాకేష్, రోశయ్య అల్లుడు పైడా కృష్ణ ప్రసాద్, కుమారుడు కె. సాంబశివరావు, ఇతర ప్రముఖులు గోవిందరాజులు, కంకటాల మల్లిక్ వి.వి. నరసింహారావు, గ్రంధి సురేష్ బాబు, పువ్వాడ సత్యం ప్రకాష్, అనుములశెట్టి నాగేష్, గ్రంధి మల్లికా మనోజ్, పువ్వాడ మస్తాన్ రావు, గ్రంధి రాంజీ, గ్రంధి రాజేష్, వప్పిలిశెట్టి కనకరాజు, కాళుకూరి నాగబాబు, అంబికా కృష్ణారావు, కంటేటి కాశీ, ఉప్పల శ్రీనివాస గుప్తా, మరియు మట్టే శ్రీనివాస్ ఇతర ఆర్య వైశ్య ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చైర్మన్
# దొన్ను దొర తనిఖీలు


**పాడేరు: ఆగస్టు 31 జయ జయహే.**

పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఆ సంస్థ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కాంప్లెక్స్ లో సదుపాయాలను నేరుగా ప్రయాణికులకు అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సౌకర్యాలు సరిగ్గా లేవని ఇటీవల అరకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను నిలదీసిన నేపథ్యంలో దొన్ను దొర ఈ సందర్భంగా పాల్గొని తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సిబ్బంది ఏవిధంగా ప్రయాణికులతో ప్రవర్తిస్తున్నారు. మరుగుదొడ్ల త్రాగునీటి సదుపాయాలను ఆయన పరిశీలించారు. కొన్ని చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆర్టీసీ అధికారులకు ఆదేశాల జారీ చేశారు.

# మారికవలస ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి

### సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ వేరొక చోట ఏర్పాటు చేయాలి,

**అరకులోయ: ఆగస్టు 31. జయ జయహే.**



మరికావలస ఏపీ టీ డబ్ల్యూ ఆర్ గిరిజన పాఠశాల సమస్య పరిష్కరించాలని స్కూల్ విద్యార్థులకు సుడడానికి వెళుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా సీపీఎం కార్యదర్శి పీ.అప్పలనరస కు అక్రమ అరెస్టులను ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర తీవ్రంగా ఖండించారు.తక్షణమే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. మారికావలస గురుకుల బాలుర సంక్షేమ హాస్టల్ ను మూసివేసి స్కూల్ స్థలాన్ని ప్రవేట్ సంస్థలకు అప్పగించడానికి స్కూల్ ముచివేశారని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు పేరుతో గిరిజన విద్యార్థులకు బలి చేసి ప్రైవేటు సంస్థలకు సేవచేస్తున్నారని విమర్శలు చేశారు.మారికవలస గురుకుల స్కూల్ యధావిధిగా కొనసాగించి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ వేరొక చోట ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. శాంతి యుతంగా గిరిజన విద్యార్థులు సమస్యలపై ఆందోళన చేస్తున్న సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పీ అప్పల నరస అక్రమ అరెస్టులను ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కె సురేంద్రఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,



## మేలైన విద్య అందించేందుకే
# సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు

### - తల్లిదండ్రుల సమ్మతితో శ్రీకృష్ణాపురం, మారిక వలసల్లో సర్దుబాటు
### - గత ఏడాది రూ. 143 కోట్లతో మౌలిక వసతుల కల్పన
### - గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం. ఎం. నాయక్ వెల్లడి

**విశాఖపట్నం, ఆగస్టు 31, జయ జయహే**

: గిరిజన విద్యార్థులకు మేలైన విద్యనందించాలని విశాఖపట్నంలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రభుత్వానికి పిల్లల భవిష్యత్ ముఖ్యమని, పిల్లలను ఎవరూ ప్రభావితం చేయకూడదని, తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవించి, వారి కోరిక ప్రకారం చేయడానికి ప్రయత్నిస్తామని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం. ఎం. నాయక్ వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ లతో కలిసి నాయక్ కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. గత ఏడాది 143 కోట్ల రూపాయలు వెచ్చించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాధులు సంభవించకుండా, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ఆర్‌వో (=ూ) ప్లాంట్లు, మరుగుదొడ్లు మరియు ఇతర ప్రాథమిక మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఐఐటీ, ఎనఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 6 సీఓఈలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఎస్సీలకు 3 (తాడికొండ, మేఘాద్రిగడ్డ, కోట), ఎస్టీలకు 1 (మారికవలస), బీసీలకు 2 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. వైజాగ్ విద్యాకేంద్రంగా ఉన్నందున మారికవలస బాలుర రెసిడెన్షియల్ భవనం సీఓఈకి అనుకూలంగా ఉందని ఎంపిక చేయడం జరిగిందని, బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ప్రముఖ విద్యాసంస్థ 'ఫిజిక్స్ వాలా' ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెరో 150 సీట్లు చొప్పున 300 మంది ఎం పి సి, 300 బై పి సి. కలిపి 600 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నామన్నారు. 10వ తరగతి మార్కుల ఆధారంగా గురుకులం సెక్రటరీ పర్యవేక్షణలో అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు . కో-ఎడ్యుకేషన్ పద్ధతిలో బోధన, ఆన్‌లైన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఏకలవ్య , ఆశ్రమ పాఠశాలల్లో ఇప్పటికే కో-ఎడ్యుకేషన్ అమలులో ఉందని, విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు మాత్రమే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు.

# సచివాలయాల్లో ప్రతిరోజూ సాయంత్రం 3-5 వరకు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 31:**



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి పని దినం సాయంత్రం 3.00 నుంచి 5.00 గంటల వరకు సంబంధిత సచివాలయ అధికారులు, సిబ్బంది స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల్లో తప్పనిసరిగా ప్రజలకుఅందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ సమయంలో ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం, గైర్హాజరు లేదా ప్రజలకు అందుబాటులో లేకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజి ఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 164 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు 65, పంచాయతీరాజ్ ు గ్రామీణాభివృద్ధి శాఖకు 41, హోం శాఖకు 22, పురపాలక శాఖకు 10, పరిశ్రమలు ు వాణిజ్య శాఖకు 6, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి ు మత్స్యశాఖకు 2, ఇతర శాఖలకు 18 అర్జీలు అందాయి.కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కే. ఆదిత్య శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, డీఎస్పీ ఎ. శివ ప్రియ, డిడిఓ కె . రత్న కుమారి, సిపిఓఎల్. అప్పలకొండ తదితర జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

## ప్రాక్టికల్ పరీక్షలకు మరో అవకాశం

**ఏయూ క్యాంపస్**

**ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో 2026 జూన్ లో నిర్వహించిన యూజీ స్పెషల్ డ్రైవ్ పరీక్షల సమయంలో ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు యూజీ విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్ ఎం. పద్మా రాజు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.బీఏ, బీఎస్సీ, బీఏ (ఓరియంటల్ లెర్నింగ్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్/ జనరల్), బీబీఏ, బీసీఏ, బీహెచ్ఎం ు సీటీ కోర్సుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు సెప్టెంబర్ 10, 2026లోగా తమ పరీక్షా కేంద్రాలను సంప్రదించి పరీక్ష తేదీ, సమయం, ప్రాక్టికల్స్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు.**

## ఏయూ పిజీ ప్రవేశాల తుది దశ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**ఏయూక్యాంపస్**

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రవేశాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తుది దశ ప్రవేశ కౌన్సెలింగ్ షెడ్యూల్ ను ఆచార్య డి. ఏ. నాయుడు సోమవారం విడుదలచేసారు. తుది దశలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల ఆన్లైన్ అనుసంధానం చేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.ఇప్పటివరకు సీటు రాని వారు , సీటు వచ్చినా మెరుగైన కోర్సు లో సీటు కోసం ప్రయత్నిస్తున్న వారు, ఇప్పటివరకు ఆప్షన్లు ఇవ్వని అభ్యర్థులు తుది దశ కౌన్సెలింగ్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు . కొత్తగా నమోదు చేసుకునే అభ్యర్థులకు కూడా ఈ దశలో ధ్రువపత్రాల పరిశీలనకు అవకాశం ఉంటుందని తెలియజేసారు.సెప్టెంబర్ 3న మూడో దశ అనంతరం ఖాళీ సీట్ల వివరాలను ప్రకటించనున్నారు. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో తుది దశ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. సెప్టెంబర్ 7న తాత్కాలిక సీట్ల కేటాయింపు, సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు ఆన్లైన్లో ఫీజు చెల్లింపు, సెప్టెంబర్ 11న ఆఫ్లైన్లో రిపోర్టింగ్ నిర్వహించనున్నాట్లు తెలిపారు.ఇప్పటికే కేటాయించిన సీటుతో సంతృప్తిగా ఉన్న అభ్యర్థులు మళ్లీ ఆప్షన్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. అయితే కొత్తగా ఆప్షన్లు ఇచ్చి మరో సీటు కేటాయింపైతే, గతంలో కేటాయించిన సీటుపై హక్కు కోల్పోతారని అధికారులు స్పష్టం చేశారు. మూడో దశ వరకు ఇచ్చిన ఆప్షన్లు తుది దశలో పరిగణనలోకి రావని, సీటు కోసం అభ్యర్థులు మళ్లీ ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు.



## అమరుల కుటుంబాల సంక్షేమంపై ఎస్పీ సమీక్ష

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 31**

విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలు, రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమంపై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రత్యేక సమీక్షనిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందిన పెన్షన్, ఆర్థిక ప్రయోజనాలు, ఇతర బెనిఫిట్ల వివరాలను పరిశీలించిన ఆయన, ఇంకా అందాల్సిన ప్రయోజనాలు, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి ప్రతి అర్హ కుటుంబానికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పదవీ విరమణ చేసిన ఐదుగురు హోంగార్డులకు నగదు చెక్కులను అందజేశారు.సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, , నార్త్ జోన్ డీఎస్పీ సి.హెచ్. జీవన, సౌత్ జోన్ డీఎస్పీశివప్రియ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి. రామకృష్ణ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి.ఈ. పవన్ కుమార్ రెడ్డి, ఆర్ఐ (వెల్ఫేర్) పి. సంజీవ్ కుమార్, ఎఎఓ కె. శ్రీనివాస్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## తొలగింపు కాదు.. విగ్రహాల క్రమబద్ధీకరణే

**నిర్వాహకులతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ రాహుల్ మీనా సమీక్ష**

**రాజమహేంద్రవరం: జయ జయహే : ఆగస్టు 31:**

గోదావరి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనుల్లో భాగంగా గట్టుపై ఉన్న మహనీయుల విగ్రహాలను తొలగించే ఉద్దేశం లేదని, ఎలాంటి నష్టం జరగకుండా క్రమపద్ధతిలో పునర్వ్యవస్థీకరిస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. విగ్రహాల నిర్వాహకులతో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.విగ్రహాలను ఒకే అలైన్‌మెంట్, సమాన దూరం, ఒకే తరహా ప్లాట్‌ఫామ్‌లపై ఏర్పాటు చేసి రివర్‌ఫ్రంట్‌కు మరింత ఆకర్షణీయమైన రూపుతీసుకురానున్నట్లు తెలిపారు. విగ్రహాల పేర్లు, గుర్తింపు, నిర్మాణ భద్రతకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని, నిర్వాహకులఅభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది రూపకల్పన చేపడతామని చెప్పారు. సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో రీలోకేషన్ పనులు నిర్వహించి, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రాజెక్టును పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ మహనీయుల విగ్రహాల నిర్వాహకులు, సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు


# సెప్టెంబర్ 2న వైఎస్ఆర్ వర్ధంతి

**కార్యక్రమాలను జయప్రదం చేయండి..**

**వైసీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు పిలుపు..**

**కొయ్యురు : (జయ జయహే ) న్యూస్ సెప్టెంబర్ 01,**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2న కొయ్యూరు మండల వ్యాప్తంగా దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు తెలిపారు.సెప్టెంబర్ 2న ఉదయం 10



గంటలకు కొయ్యూరు మండలం నల్లగొండ గ్రామంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ప్రధాన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాల వద్ద ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమాలకు మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, మహానేత అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల ఎంపీపీ బుడుగు రమేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు గాడి సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సీ కృష్ణతో కలిసి పిలుపునిచ్చారు.



## వరుస దొంగతనాల కేసులను ఛేదించిన పోలీసులు

**అనకాపల్లి జయ జయహే అనకాపల్లి**

పట్టణ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న నిందితులను అనకాపల్లి టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుంచి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది . బి ఆర్ టి కాలనీ చెందిన ముప్పిడి రాజు అనే పాత నేరస్తుడు నీ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది నిందితుడు ఎన్టీఆర్ గ్రౌండ్ వద్ద పార్క్ చేసిన స్కూటీ డిక్కీ తెరిచి రెండు సెల్ ఫోన్లు అలాగే మరో చోట చోడవరం నాయుడు జ్యువెలర్స్ పార్కింగ్ ఏరియాలో స్కూటీ డిక్కీ నుంచి 5000 రూపాయల నగదును దొంగలించినట్టు పోలీసు విచారణలో అంగీకరించాడు నిందితుడు వద్ద నుండి నగదు సెల్ ఫోన్లు రికవరీ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగింది . అనకాపల్లి రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశంలో ఒకటి అక్కడే సమీపంలో అన్నా కాంటీన్ వద్ద మరొకటి ఒకే రోజు రెండు స్కూటీలను దొంగలించిన కేసులను పోలీసులు విజయవంతంగా చేదించడం జరిగింది . ఈ చోరీలకు ఒక మైనర్ బాలుడు పాల్పడినట్టుగా గుర్తించడం జరిగింది . అతను వద్ద నుంచి రెండు స్కూటీ లని రికవరీ చేయడం జరిగింది . ఈ కేసును త్వరితగతిని ఛేదించిన రికవరీ చేయడంలో చురుగ్గా వ్యవహరించిన అనకాపల్లి టౌన్ ఎస్ఐ కళ్ళు వెంకటేశ్వరరావును మరియు సిబ్బంది సముద్రం ఆర్ పి నాయుడు టి ఎస్ నాయుడు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించే ప్రశంసించడం జరిగింది

## వెలిగొండ 3 దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే...!

**టీడీపీ గుంటూరు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య**

**గుంటూరు, జయ జయహే :**



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మూడు దశాబ్దాల క్రితం స్వయంగా శంకుస్థాపన చేసిన 'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' మొదటి దశను సోమవారం ఆయనే ప్రారంభించడం ప్రజా సేవ పట్ల ఆయనకున్న అంకితభావానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ఆ చారిత్రాత్మక క్షణంలో కృష్ణమ్మ జలాలను చూసి సాష్టాంగ ప్రణామం చేయడం ఆయన నిరంతర సంకల్పానికి, ప్రజాసేవ పట్ల ఆయన అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1996 మార్చి 5న ఆయనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎన్నో సవాళ్లు ఎదురైనా, తానే శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును మరల తానే ముఖ్యమంత్రిగా ప్రారంభించి జాతికి అంకితం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలకు నిదర్శనమన్నారు. రికార్డు స్థాయిలో పరిహారం అందించేందుకు కేవలం 48 రోజుల వ్యవధిలోనే ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు రూ. 768 కోట్ల మేర పరిహారం అందించి పనులను పరుగులు పెట్టించారని పేర్కొన్నారు. దేశంలో ఏ ప్రాజెక్టు విషయంలోనూ ఇంత వేగంగా పునరావాస కార్యక్రమాలు జరగలేదని కానీ వెలుగొండ ప్రాజెక్టు విషయంలో మాత్రం చంద్రబాబు దీర్ఘ దృష్టి స్పష్టంగా కనిపిస్తోందని అధికార ప్రతినిధి లక్ష్మయ్య కొనియాడారు.



## అంకిత భావంతో కరాటే శిక్షణ

**ఎల్లో బెల్ట్ సర్టిఫికెట్స్ అందజేసిన అనకాపల్లి సీఐ అశోక్ కుమార్**

**ఉక్కునగరం, ఆగష్టు 31, జయ జయహే :**

ఉక్కు నగరం సెక్టర్ 11 లో కరాటే కోచ్ సిహెచ్ నర్సింగరావు దగ్గర శిక్షణ పొందిన వారికి అనకాపల్లి శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అశోక్ కుమార్ ఎల్లో బెల్ట్ సర్టిఫికెట్స్ ను సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కలియుగములో వ్యక్తిగతంగా కానీ పరోక్షంగా కానీ ఎవరికైనా రక్షణ కల్పించడానికి కరాటే ఎంతో దోహదపడుతుందని, కరాటే శిక్షణ కేవలం రక్షణ గురించి కాకుండా శరీర దృఢత్వానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిహెచ్ నర్సింగ్ రావు గత 20 సంవత్సరాలు నుండి చిన్న పిల్లలకు అంకిత భావం క్రమశిక్షణతో కరాటే శిక్షణ ఇవ్వడం పట్ల ఆయన అభినందించారు. కార్మిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్య తో పాటు క్రీడా స్ఫూర్తిని కూడా శిక్షణ అందించావలసిందిగా కోరుతూ ఈ క్రీడల్లో సర్టిఫికెట్స్ తమ ఉన్నత చదువులకు ఉద్యోగాలకు రిజర్వేషన్ మార్కు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కరాటి కోచ్ సిహెచ్ నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరాటి డైరెక్టర్ అండ్ ఎగ్జామినర్ ఎం అప్పలనాయుడు సిక్స్ బ్లాక్ బెల్ట్ డాన్ బి బాలకృష్ణ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలకు చమర గీతం పాడాలి

**అనకాపల్లి జయ జయహే**




కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానానికి చమరకేతం పడాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కనుక జిల్లా నుంచి సిపిఐ బృందం సిపిఐ జిల్లా కార్యదర్శి రాజన్న దొరబాబు పిలుపునివ్వడం జరిగింది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు బృందం ఢిల్లీ బయల్దేరింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపుతూ నిత్యవసర ధరలను అదుపులో చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని పెరుగుతున్న ధరలతో సామాన్య మధ్య తరగతి ప్రజల జీవనం భారంగా మారిందని నిరుద్యోగం పెరుగుతున్నప్పటికీ యువతకు ఉపాధి కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని పంటలకు కనీసం మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని సార్వత్రిక విద్య వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్మికుల హక్కులను పరిరక్షించాలని ఉపాధి అవకాశాలను పెంచాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదని ఆయన అన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరించే విధానాలను తక్షణమే నిలిపివేయాలని ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు దేశ సంపద కొద్ది మంది కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ నిరంతర నిరంతరం పోరాడుతుందని రాజన్న దొరబాబు తెలిపారు ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా వామపక్ష ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు సెప్టెంబర్ ఢిల్లీలో నిర్వహించిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంత చేయడానికి అనకాపల్లి జిల్లా నుంచి సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నామని ఆయన తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానం ప్రజల హక్కుల కోసం ఢిల్లీలో జరిగే ఆందోళనలో జిల్లా సిపిఐ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్మిక కర్షక హక్కుల కోసం పోరాటమే మా మార్గమని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అప్పలరాజు కార్యవర్గ సభ్యులు గురుబాబు రాధాకృష్ణ జిల్లా సమితి సభ్యులు దేవుడి బాబు రాజు కాశి బాబు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి చెడుగుడు పోటీలులో ఘన విజయం సాధించిన చూచుకోండ జట్టు

**టిడిపి మరియు వైఎస్ఆర్సీపీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాన్సు బేబీ డ్యాన్స్ సాంస్కృతిక కార్యక్రమశీ**

**మునగపాక, ఆగస్టు 31, జయ జయహే:**



మండలంలో గణపర్తి గ్రామంలో శ్రీ మొదకొండమ్మ ఉత్సవం సందర్భంగా గ్రామంలో అట్ట హాసంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ పండుగ సందర్భంగా టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆడారి గోపీ మరియు వైసిపి గ్రామ అధ్యక్షుడు చధరం సత్తిబాబులు లక్కీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ సాంస్కృతిక కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. ఈ కార్య క్రమానికి స్టేజ్ మరియు సౌండ్ సిస్టమ్ లను దాడి షణ్ముఖ, చదరంవెంకటేష్ లు ఆరెంజ్ చేయడం జరిగింది. అందరు కలిసి ఈ పండుగని చేస్తున్నందుకు, గుడి కమిటి చైర్మన్ చదరం రమణ మరియు పలువురు అభినందనలు తెలిపారు. గణపర్తి గణేష్ కబ్బాడి యూత్ పెంటకోట గణేష్, కర్రి సాయి కుమార్, యల్లపు మహేంద్ర, చదరం సంతోష్, శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి చెడుగుడు పోటీలకు మొదటి ఐదు బహుమతులు చూచుకోండ, గణపర్తి, రాజాం, అచ్చుతపురం శాంతి నగర్ కాలనీలుకు ఆడారి గోపీ, కాండ్రెగుల హేమచంద్ర, చదరం ధార బాబు, కర్రి జగన్, చదరం నవీన్, కర్రి లక్ష్మి నారాయణలుచే బహుమతులు యివ్వడం జరిగింది. ఈ చెడుగుడు పోటీలకు ముఖ్య రిఫరీలుగా తిమ్మరాజుపేట రాము నిర్వహించారు.



## కుబేర యోగం వెబ్‌సైట్ ప్రారంభం

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 31:**

ధవళేశ్వరందోష నివారణ హోమాలు, జ్యోతిష్య--వాస్తు సేవలను సామాన్యులకు అందుబాటు ధరలో అందించాలనే లక్ష్యంతో 'కుబేర యోగం' వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించినట్లు సంస్థ అధ్యక్షుడు వేలివెంటి శాయి శ్రీకృష్ణ శర్మ తెలిపారు. స్థానిక బ్యారేజీరామాలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, చండీ హోమం, గణపతి హోమం, మహారుద్రాభిషేకం, శని దోష నివారణ వంటి పూజలను కేవలం రూ.300తో వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని స్వయంగా నిర్వహించుకోవచ్చని చెప్పారు. అలాగే జాతక విశ్లేషణ, వాస్తు సలహాలు, ముహూర్తాల ఎంపికతో పాటు ఉపనయనం, లక్షవత్తుల నోము, షష్ఠిపూర్తి వంటి కార్యక్రమాలను కూడా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. పుష్కరాల సందర్భంగా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.






## శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలకు పందిరి రాట ముహూర్తం

**రాజమహేంద్రవరం: జయ జయహే:**

ఆగస్టు 31:ధవళేశ్వరం పరశురాముడు బోరింగ్ సెంటర్, పాత మునిసిబ్ గారి వీధిలో సెప్టెంబర్ 14 నుంచి ప్రారంభం కానున్న శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి 6వ నవరాత్రిమహోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం 10:49 గంటలకు పందిరి రాట ముహూర్తాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగావేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. గత ఐదేళ్లుగా ఉత్సవాలకు విరాళాల రూపంలో సహకరిస్తున్న దాతలు, భక్తులు, స్థానికులు, కమిటీ సభ్యులకు ఉత్సవ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. సెప్టెంబర్ 14 నుంచి ప్రారంభమయ్యే మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



## మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన..

**కొయ్యూరు : (జయ జయహే ) న్యూస్ సెప్టెంబర్ 01,**

కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో కొయ్యూరు సీఐ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ, కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా వాడాలని, అపరిచితుల నుండి వచ్చే కాల్స్, మెసేజ్ లు, లింకులను నమ్మవద్దని సూచించారు. ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, పాస్ వర్డ్ లు ఇతరులతో పంచుకోవద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలన్నారు. మహిళలు ఏ వేధింపులకు గురైనా భయపడకుండా తల్లిదండ్రులు, అధ్యాపకులు లేదా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర సమయంలో 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాలకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థి దశను విలువైనదిగా భావించి ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని, తాత్కాలిక ఆకర్షణలకు లోనుకావద్దని సూచించారు. ఈ రోజు చేసే కష్టం రేపటి విజయానికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ తాత్కాలిక అధ్యాపకులకు ఇంటర్వ్యూలు

**ఏయూ క్యాంపస్**



ఆంధ్రా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో తాత్కాలిక అధ్యాపకుల ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు . ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య కన్వినర్ గా 6 గురు సభ్యుల బృందం ఇంటర్వ్యూలు చేపడుతున్నారు . ఇంజనీరింగ్ కాలేజ్ అన్ని విభాగాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల స్థానంలో బోధించేందుకు టెంపరరీ టీచింగ్ ఎరేంజ్ మెంట్ ( టిటిఏ) చేస్తున్నారు . తరగతులు ఖాళీగా ఉండకుండా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తాత్కాలిక పద్ధతిన అర్హులైన వారిని ఎంపిక చేస్తున్నారు . జూలై 25 నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు . అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన అనతరం ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా తాత్కాలిక బోధనకు అవకాశం కల్పిస్తారు .



## అరకులో జాతీయ ఆదివాసి స్వయం పాలన కమిటీ నియామకం


**అరకులోయ: ఆగస్టు 31. జయ జయహే.**

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వేలి మండలంలో సోమవారం జాతీయ ఆదివాసి స్వయం పాలన సాధన సమితి ఆధ్వర్యంలో తాత్కాలిక మండల కమిటీని నియమించారు. మునుపల్లి పండన్న సమక్షంలో 8 మందితో ఈ కమిటీ ఏర్పడింది. సుర్ల పోతురాజు మండల ఇన్చార్జి గా, కొర్ర ప్రసన్న కుమార్ మండల అధ్యక్షులుగా, మిగిలిన 6 గురు కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ నియామకం జై భీమ్ జై ఆదివాసి నినాదాలతో జరిగింది,

## రెండు గ్రామాలకు రహదారి కష్టాలు

**2 కిలోమీటర్ల మట్టి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు -- తారు రోడ్డు నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్**

**అరకు:ఆగస్టు 31. జయ జయహే.**



అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం కొర్రాయి పంచాయతీ పరిధిలోని అంజోడ సిమిలిగుడ, శాంతినగర్ గ్రామాల ప్రజలు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు గ్రామాల్లో కలిపి సుమారు 57 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఇప్పటికీ సరైన తారు రహదారి సౌకర్యం లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంజోడ పైనరీ నుంచి శాంతినగర్, అంజోడ సిమిలిగుడ గ్రామాల వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర మట్టి రహదారి మాత్రమే ఉంది. వర్షాకాలంలో ఈ రహదారి బురదమయంగా మారి పూర్తిగా అధ్వానంగా తయారవుతుందని, దీంతో నిత్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్తులు తెలిపారు. విద్యార్థులు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు గ్రామాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి సమస్యపై గతంలో అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి అంజోడ పైనరీ నుంచి శాంతినగర్, అంజోడ సిమిలిగుడ వరకు తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టి తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## దుప్పితూరులో పోలీసుల పల్లె నిద్ర

**సమస్యలు తెలుసుకోవడానికే పల్లెనిద్ర - ఎస్సైలు సుధాకర్, వెంకటరావు**

**అచ్యుతాపురం, ఆగస్టు 31, జయ జయహే:**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికే పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నట్లు ఎస్ఐలు సుధాకర్, వెంకటరావు తెలిపారు. ఆదివారం రాత్రి తొలి విడతగా దుప్పితూరు గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామస్థాయిలో నెలకొన్న శాంతిభద్రతల సమస్యలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, మహిళలపై నేరాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందించడంతో పాటు, సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్ఐలు తెలిపారు. పల్లె నిద్రలో మాజీ సర్పంచ్ ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవలకు పదవీ విరమణ లేదు

**ఉద్యోగ విరమణ చేసిన సూర్య ప్రకాష్ ను సత్కరించిన మహేష్, భట్టిప్రోలు**

**భీమవరం ; జయ జయహే**



పదవీ విరమణకు ఉద్యోగాలకు గానీ సేవకు కాదని వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, మార్నింగ్ కాఫీ క్లబ్ పిఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన కొప్పినీడి సూర్య ప్రకాష్ (కృత్తివెన్ను) ను సోమవారం వారు సత్కరించారు. సమాజ సేవలో ముందుండాలని అన్నారు..




## నిడదవోలులో ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎంపిక

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నిడదవోలు భాగ్ కన్వీనర్ గుడ్ల మోక్షేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన నగర కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు సంస్థను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.నూతన నగర కార్యదర్శిగా కొల్లి రోహిత్, సంయుక్త కార్యదర్శులుగా బండి గనరామ్ సాయి, కోయి తేజ వీరేంద్ర, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సబీర్ అహ్మద్, కంటంశెట్టి సూర్యనారాయణ ఎంపికయ్యారు.నగర సామాజిక మాధ్యమాల కన్వీనర్‌గా తలుపురి మణికంఠ, విద్యార్థుల కోసం సేవా విభాగం కన్వీనర్‌గా తలుపురి సాయి, విద్యార్థుల అభివృద్ధి విభాగం కన్వీనర్‌గా కాకర్ల కిషోర్, క్రీడా విభాగం కన్వీనర్‌గా బొర్రా డేనియల్ ఎంపికయ్యారు. నగర కార్యవర్గ సభ్యులుగా పాఠంశెట్టి తరుణ్, శాంతి కుమార్ ఎంపికయ్యారు. నగర మహిళా సంయుక్త కార్యదర్శి బాధ్యతను త్వరలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు ఏబీవీపీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బూరుగుపల్లి శేషారావు చేతుల మీదుగా 'గో రక్ష ఏఐ మోడ్' ప్రారంభం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**





గో సంరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే దిశగా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీ వీరవల్లి యోగేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన లి'గో రక్ష ఏఐ మోడ్'లిను ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బూరుగుపల్లి శేషారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ గో సంరక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయడం అభినందనీయమన్నారు. సాంకేతికతను వినియోగించడం ద్వారా గోవుల సంరక్షణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గో సంరక్షణ పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గోవుల రక్షణ, సంరక్షణకు సాంకేతికతను జోడించే ఈ ప్రయత్నం మరింత విస్తరించి, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలవాలని బూరుగుపల్లి శేషారావు ఆకాంక్షించారు. కార్యక్రమ నిర్వాహకుడు వీరవల్లి యోగేశ్వరరావును ఆయన అభినందించారు.




## ఫారెస్ట్--రెవెన్యూ భూ వివాదం పరిష్కరించాలి

**బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 31,జయ జయహే**

బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణమెట్ట గ్రామంలో ఫారెస్ట్, రెవెన్యూ శాఖల మధ్య నెలకొన్న భూ వివాదాన్ని పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు చిన్ని రాజు మాట్లాడుతూ 1971లో గ్రామంలోని గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన పేదలకు సర్వే నంబర్లు 352/1, 352/6, 353/3, 353/5, 359/1లో సుమారు 60 ఎకరాలకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారని తెలిపారు.ఏళ్లుగా పేదలు భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి భూములపై హక్కులు ఎవరివో తేల్చి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చొక్కలింగం, మునిచంద్ర, ధనుంజయశెట్టి, రైతు సంఘం నాయకుడు ధనుంజయనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, రాఘవయ్య, సన్యాసయ్య తదితరులు పాల్గొన్నారు.




## జాబ్ మేళలో పదిమంది ఎంపిక

**చోడవరం ఆగస్టు 31 జయ జయహే**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం వారి నిర్వహణలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో పదిమంది అభ్యర్థులు ఎంపికయ్యారు. డెక్కన్ కెమికల్స్ కి చెందిన హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ భాస్కర్ కళాశాలలో నిర్వహించినఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మొత్తం 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు, వీరిలో పదిమంది విద్యార్థులు ఎంపికవుగా వారిలో డిగ్రీ, పీజీ విద్యార్థులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్,అలాగే ప్లేస్మెంట్స్ ఇన్చార్జ్ డాక్టర్ సిహెచ్ లక్ష్మీ, అలాగే కెమిస్ట్రీ విభాగంలో హెచ్ ఓ డి అండ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ఎస్ అనురాధ,డాక్టర్ జయలక్ష్మి మంగమ్మ , జి వెంకటేష్ , డాక్టర్ ఎస్ మల్లిబాబు ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## సౌత్రియం భూములు సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి

**వరదయ్యపాలెం,ఆగస్టు 31,జయ జయహే**

వరదయ్యపాలెం పాదరకుప్పం రెవెన్యూ పరిధిలోని సౌత్రియం భూములను ఏళ్లుగా సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులు, పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండలం పాండూరు సీపీఐ శాఖ సమావేశం ఎస్.మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ సౌత్రియం భూములను అనర్హులు, స్థానికేతరులు, ధనవంతులు, రాజకీయ పలుకుబడి ఉన్నవారు ఆక్రమిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 40 ఏళ్లుగా భూములను సాగు చేస్తున్న స్థానిక గిరిజనులు, రైతులకు వెంటనే రైతువారీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చంద్ర, మురళి, ధనుంజయులు, చెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్థి సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31,జయ జయహే**



శ్రీకాళహస్తి సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలోని శ్రీ అంజంజి వినాయక స్వామివారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక హోమం, పూజలు, హారతులు, ధూప దీప నైవేద్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ బి.కె. వెంకటేశులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసులో నిందితుల అరెస్ట్

**సూళ్లూరుపేట, ఆగస్టు 31,జయ జయహే**

సూళ్లూరుపేటలో గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 21న రాత్రి నిధి వైన్ షాప్ సమీపంలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై మణిదీప్ లేఅవుట్స్ ప్రాంతానికి తీసుకెళ్లి దాడి చేయడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతుడి వద్ద ఉన్న వాచ్, రూ.200 నగదును తీసుకుని, అతని బ్యాగును కోళ్లమిట్ట శ్మశానం వద్ద తగులబెట్టి పరారైనట్లు పేర్కొన్నారు.డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ అజయ్‌కుమార్, సిబ్బంది దర్యాప్తు చేపట్టి ఆగస్టు 31న నిందితుడిని అరెస్ట్ చేశారు. మరో నిందితుడి కోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఘనంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కుంభాభిషేకం

**బి.ఎన్. కండ్రిగ, ఆగస్టు 31,జయ జయహే**

బి.ఎన్. కండ్రిగ మండలం కమ్మవారిపాళ్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కుంభాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నూకతోటి రాజేష్, మండల అధ్యక్షుడు కె.మణినాయుడు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి పవిత్ర జలాలతో కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం నాయకులు, భక్తులు ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



## బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి- టెక్కలి పరశురాం

**మునగపాక, ఆగస్టు 31, జయ జయహే:**

సెప్టెంబర్ 2 ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు యలమంచిలి గుర్రప్ప కళ్యాణ మండపంలో జరిగే జన్మదిన వేడుకలకు అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ నుండి బైక్ ర్యాలీతో యలమంచిలి చేరుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి జనసైనికులు బైక్ ర్యాలీలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం తెలిపారు. జనసేన యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే సమక్షంలో జరుగుతుందని అన్నారు. అలాగే సెప్టెంబర్ 2 న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో జరిగే పోలవరం జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి నాలుగు మండలాల నుండి బస్సులు బయలుదేరుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు విజయవంతం చేయాలని కోరారు.




## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్ కు ఏపీ జేఏసీ వినతి పత్రం

**విజయనగరం (జయ జయహే)**

సోమవారం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం మొదటి దశ ఉద్యమం లో భాగంగా జిల్లా జేఏసీ అన్ని సంఘాల నాయకులు తో కలిసి విజయనగరం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ జేఏసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమొరాండం అందచేయుట జరిగినది.ఏపీ జెఏసి అమరావతి జనరల్ సెక్రటరీ భానుమూర్తి ,మహిళ విభాగ చైర్మన్ ఆదిలక్ష్మి బంగార్రాజు,జయదీర్ సురేష్ , రామకృష్ణ , అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న పాతపట్నం ఎమ్మెల్యే

**అనకాపల్లి జయ జయహే**

నక్కపల్లిలో జరగబోవు పోలవరం ఎడమ కాలువ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తెలుగుదేశం అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులు అనంతలక్ష్మి సోమవారం అనకాపల్లి శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది వీరికి అనకాపల్లి జనసేన పార్టీ ఇన్చార్జి బేమర్శెట్టి రామ్ కి వారికి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది . అలాగే ఆలయ పాలకవర్గ సభ్యులు ఆలయ చైర్మన్ పీల నాగ శ్రీను (గొల్ల బాబు ) ఆలయ రాచమర్యాదలతో దేవాలయాలకు తోడుకునే మేళతాళాలతో స్వాగతం పలకడం జరిగింది . అమ్మవారి దర్శనానంతరం వారికి అమ్మవారి తీర్థ ప్రసాదములు అమ్మవారి చిత్రపటం అనంతరం వారికి ఘనంగా దుస్సాలలతో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై ప్రత్యేక గీతం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31,జయ జయహే**



శ్రీకాళహస్తి దక్షిణ కాశీగా పేరొందిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రతి ఏటా వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేకతను తెలియజేస్తూ రచయిత గంగపుత్ర గాంధీ ప్రత్యేక పాటను రచించారు. ఈ పాటకు సంబంధించిన నృత్య ప్రదర్శనను క్లాసికల్ డాన్సర్ చిరంజీవి శ్రీ పావని ప్రారంభించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ నిర్వహించే వివిధ వేడుకలు, ఉత్సవాల విశిష్టతను పాట ద్వారా చిత్రీకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్‌బాబు, కెమెరామెన్ ప్రదీప్‌కుమార్, రామకృష్ణ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com